بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6

సంచిక 04

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**28 జనవరి 2021, 14 జమాది ఉస్సాని 1442 హి.ఖ, 28 సులహ్ 1400 హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ الَّذِیۡنَ اٰمَنُوۡا ثُمَّ کَفَرُوۡا ثُمَّ اٰمَنُوۡا ثُمَّ کَفَرُوۡا ثُمَّ ازۡدَادُوۡا کُفۡرًا لَّمۡ یَکُنِ اللّٰہُ لِیَغۡفِرَ لَہُمۡ وَلَا لِیَہۡدِیَہُمۡ سَبِیۡلًا ○ (النساء:138)

అనువాదం: ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొందించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు.

(నిసా: 138).

**పరస్పరం ప్రేమానురాగాలతో జీవించండి, విభేదాలు, వైశమ్యాలను వదిలివేయండి. అన్ని రకాల హేళనలు, హేవగింపుల నుండి దూరముగా ఉండండి. ఎందుకనగా హేళన స్వభావం మానవున్ని సత్యం నుండి దూరం చేసి ఎక్కడి నుండో మరెక్కడికో చేర్చుతుంది. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### మీ జీవితంలో మార్పును సృష్టించుకోండి:

వాస్తవమేమనగా దేవుడు కోరునది చేయగల సమర్థుడు. జనావాసాలు గల ప్రాంతాలను ఖండరాలుగా, ఖండరాలుగా ఉన్న ప్రాంతాన్ని జనావాసాలుగా పరివర్తనం చేయగలడు. బాబుల్‌ను ఏమి చేశాడు?. ఆ ప్రాంతాన్ని మానవుడు జనావాసా ప్రాంతంగా తీర్చి దిద్దాలని ప్రణాళికను రూపొందించుకున్నాడు. కాని ఆ ప్రాంతం ఖండరాలుగా మారిపోయింది, గుడ్ల గూబల నివాస స్థలంగా మారిపోయింది. కాని మానవుడు ఖండరాలుగా మార్చాలనుకున్న ప్రాంతం ప్రపంచానికే మూల కేంద్రముగా మారిపోయింది. కావున బాగుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్‌ను వీడి ఔషదాలపై, ప్రణాళికలపై నమ్మకాన్ని పెంచుకోవడం మూర్ఖత్వవే అవుతుంది. ఒక క్రొత్త జీవితాన్ని పొందాలనుకున్నచో అధికముగా అస్తఘ్ఫార్‌లు చదవగలరు. అధిక పనులలో నిమగ్నమయ్యేవారు అధికముగా భయపడవలెయును. ఉద్యోగస్తులు ప్రాథమిక విధులను అధికముగా వదిలి వేస్తుంటారు. కేవలం కొన్ని సందర్భాలలోనే జొహర్ మరియు అసర్, అదే విధముగా మఘ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువవచ్చును. ఒకవేళ నమాజ్ కోసం పై అధికారులను సమయం అడిగినచో వారు తప్పక కేటాయిస్తారనే విషయం నాకు తెలుసు. ఇందుకోసం ఉన్నత అధికారులు తమ క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు కూడ జారి చేస్తారు. ఇలాంటి సాకులను చూపి నమాజ్‌లను వదిలి వేయడమనగా అది కేవలం మనస్సు యొక్క అల్లరి అనబడుతుంది తప్ప మరేమి కాదు. దేవుని హక్కులు మరియు దేవుని దాసుల హక్కులను చెల్లించు విషయంలో దౌర్జన్యంగా వ్యవహరించకుము.

### మీరు దేవుని సన్నిహితులలో చేరిపోండి:

నేటి రోజులు చాలా భయంకరముగా ఉన్నాయి. దేవుని ఆక్రోషానికి తప్పక భయపడాలి. సత్పుర్షులను కాకుండా అల్లాహ్ తాలా మరెవరిని పట్టించుకోడు. కావున పరస్పరం ప్రేమానురాగాలతో జీవించండి, విభేదాలు, వైశమ్యాలను వదిలివేయండి. అన్ని రకాల హేళనలు, హేవగింపుల నుండి దూరముగా ఉండండి. ఎందుకనగా హేళన స్వభావం మానవున్ని సత్యం నుండి దూరం చేసి ఎక్కడి నుండో మరెక్కడికో చేర్చుతుంది. కావున పరస్పరం గౌరవంగా నడుచుకోండి. ప్రతి ఒక్కరు తమ సౌఖ్యంపై తన సోదరుని సౌఖ్యానికి ప్రాధాన్యత నివ్వండి. అల్లాహ్ తాలాతో ఒక స్వచ్ఛమైన సంధిని కుదుర్చుకొనుము. అతని విధేయతలోకి తిరిగి రమ్ము. ఈ భూమండలం అల్లాహ్ తాలా ఆక్రోషానికి గురి అవుచున్నది. పరిపూర్ణ స్థాయిలో తమ పాపములన్నింటి నుండి తౌబహ్ చేస్తూ దైవ సన్నిధిలో మోకరిల్లువారే అతని ఆక్రోషం నుండి కాపాడబడుతారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 241-243).

**ఇతడు ధార్మిక సేవ చేసినచో తన సోదరుడి దయా దక్షణ్యాలపై జీవించును అని ఎందుకు ఆలోచిస్తున్నారు. ఇతడు ధార్మిక సేవ చేసినచో అల్లాహ్ తాలా ఇతని సోదరుడి జీవనాధారములో శుభములు, సంవృద్ధిని కల్గించును అని మీరు ఎందుకు ఆలోచించడం లేదు.**

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియ ల్లాహు తాలా అన్‌హు హజ్రత్ అబూ హురైరహ్ రజి జీవిత ఘట్టమును గూర్చి ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అబూహురైరహ్ రజి ఇస్లాంను స్వీకరించిన కాలంలో "తాను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలలో కూర్చొని హుజూర్ (స) ప్రవచనాలను వినాలి" అనే ఉత్సాహం వారి మనస్సులో కల్గింది. ఆ క్రమంలోనే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చి ఏదేని విషయమును ప్రస్తావించినచో దానిని ఎక్కడ వినకుండా పోతానో అనే భయంతో వారు రజి రాత్రింభ వళ్ళు మస్జిద్‌లోనే ఉండేవారు. వారి అసంఖ్యాక కథనాలను చూసి అనేకులు హజ్రత్ అబూహురైరహ్ రజి చాలా ప్రారంభ కాలపు మరియు గొప్ప అనుచరులని భావిస్తుంటారు. కాని వాస్తవానికి వారు ప్రారంభ కాలపు అనుచరులు కాదు, వారు కేవలం రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించుటకు మూడు సంవత్సరాల ముందు విశ్వసించారు. కాని అందరి కంటే ఎక్కువ కథనాలు వారివే ప్రస్తావించబడుతాయి. బహుశా ఈ కారణం వలనే ప్రజలకు ప్రారంభ కాలపు అనుచరులను గూర్చి తెలియకున్నా కూడ హజ్రత్ అబూహురైరహ్ రజిను గురించి మాత్రం తెలియును. ఎందుకనగా హదీస్‌లలో పదే పదే హజ్రత్ అబూ హురైరహ్ ఇలా తెలిపారు, అబూ హురైరహ్ అలా తెలిపారు అనే ప్రస్తావన వస్తుంది. మొత్తానికి వారు చాలా కాలం తరువాత ఇస్లాంను స్వీకరించారు. కాని ఇస్లాం ధర్మమును నేర్చుకోవాలనే కుతూహలం వారిలో ఉన్నందున వారు విశ్వసించడంతోనే ఇకపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలలో పాల్గొనకుండా ఉండకూడదని వాగ్దానం చేసుకున్నారు. అలా వాగ్దానం చేయడానికి కారణం ప్రజలు హుజూర్ (స) ప్రవచనాలను చాలా కాలం నుండి వినుకుంటూ వస్తున్నారు, కాని తనకు మాత్రం చివరిలో విశ్వసించే భాగ్యం లభించడమే.

(9వ పేజిలో చదువుము)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివిధ కథనములు:**

(1038) హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జహ్ని రజియల్లాహు తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా ప్రాంతంలో ఫజర్ నమాజ్‌ను ఉదయం వర్షం కురువడం ఆగిన తరువాత చదువించారు. ఆ వర్షం రాత్రి నుండి కురుస్తూనే ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించిన తరువాత ప్రజల వైపు తిరుగుచూ "మీ సంరక్షకుడైన అల్లాహ్ ఏమి అన్నాడో మీకు తెలుసునా? అని" ప్రశ్నించారు. అందుకు అనుచరులు " అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)కుయే బాగుగా తెలుసును " అని సమాధానం ఇచ్చారు. (అందుకు హుజూర్ (స) అనుచరులతో)అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు: ఈ రోజు ఉదయం నా దాసులలో కొందరు వ్యక్తులు నాకు విశ్వాసులైనారు, మరి కొందరు నాకు అవిశ్వాసులైనారు. ఎవరైతే అల్లాహ్ దయానుగ్రహం మరియు కరుణల వలన మనపై వర్షం కురిసింది అని భావించారో వారు నా విశ్వాసులైనారు. రాశిఫలాలకు అవిశ్వాసులైనారు. కాని ఎవరైతే ఫలాన ఫలాన రాశులు ప్రారంభం కావడం వలన వర్షం కురిసిందని భావించసాగారో వారు నాకు అవిశ్వాసులైనారు, రాశిఫలాలకు విశ్వాసులైనారు.

(1039) హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు: దైవ రహస్యములకు ఐదు తాళం చెవులు గలవు. వాటిని కేవలం అల్లాహ్‌యే ఎరుగును. రేపు ఏమి జరుగబోతుందో అనే విషయం ఎవరికి తెలియదు. ఎప్పుడు కరిణించబడునో ఎవరికి తెలియదు. మరుసటి రోజు ఏమి ఆర్జిస్తాము అనే విషయాన్ని కూడ ఏ ప్రాణికి తెలియదు. ఏ ప్రాంతంలో మరుణిస్తాము అనే విషయం కూడ ఏ ప్రాణికి తెలియదు. వర్షం ఎప్పుడు కురుస్తుంది అనే విషయం కూడ ఏ ప్రాణికి తెలియదు.

(సహి బుఖారి, కితాబుల్ ఇస్తస్ఖా, ప్రచురణ ఖాదియాన్ 2006).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన పోటి:-**

**ప్రతి వ్యతిరేకిని పోటికి పిలిచాము మేము.**

اِنَّ السُّمُوْمَ لَشَرُّ مَا فِي الْعَالَمِ ۞ شَرُّ السُّمُوْمِ عَدَاوَةُ الصُّلَحَاءِ

**ఫాద్రి ఇమాదొద్దీన్ కొరకు 50 రూపాయల బహుమాన పోటి:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా సమాధానం ఇచ్చారు: అరబ్‌కు చెందిన పండితులు, వారి గొప్ప గొప్ప కవులు ఆ గ్రంథ వాక్యముల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికి దాని విశిష్టతను అంగీకరించడమే గాకుండా కఠినాతి కఠినమైన శత్రువులు కూడ ఆ గ్రంథ వాక్యపు వైభవోపేతమైన ఘనతను చూసి చాలా ఆశ్చర్యపోయారు. వారిలో అనేకులైన భాషా వివరణ, విపులీకరణల సిద్ధాంత అవగాహన పరులు, హాస్యప్రాసలో ప్రావీణ్యులు, న్యాయబద్దులు అందరు ఖుర్‌ఆన్ విధానమును మానవ శక్తులకు అతీతమని భావించి, ఒక గొప్ప అద్భుతముగా నమ్మి విశ్వాసం తీసుకొచ్చారు. ఇందుకు సాక్ష్యములు కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల గలవు. వారిలో కఠినత్వ రహిత ప్రజలు ఏదో కారణంతో విశ్వసించకున్నను వారు కూడ సంభ్రమాశ్చర్యంలో మునిగి ఇదొక గొప్ప మహిమ గల గ్రంథమని, దీనికి పోటియే లేదని అంగీకరించారు....... నేడు ఇంతటి మహాద్భుతమైన ఈ గ్రంథ విధానంపై ఎలాంటి వారు ఆరోపణలు చేయుచున్నారనగా, వారిలో ఒకరికి అరబి భాషలో రెండు వరసలు కూడ తప్పులు దొర్లకుండా, స్పష్టముగా వ్రాసే అవగాహన కూడ లేదు. ఒకవేళ ఏ అరబ్బునితోనైన మాట్లాడవలసి వచ్చినచో అతడు ముక్కలు ముక్కలుగా, ప్రాస రహితముగా, తప్పులతో మాట్లాడుతాడు. ఒకవేళ ఎవరికైన అనుమానం ఉన్నచో పరీక్షించి చూసుకోవచ్చును....... మరల ఈ క్రింది విషయంలో వివేక వంతులు చాలా ఎక్కువగా ఆలోచించాలి. అదేమనగా, ఒక గ్రంథము స్వయముగా ఒక భాషా పాండిత్యం గలవారిపై అవతరించినప్పుడు, దాని సంపూర్ణ భావజాలం, ప్రాస విషయంలో భాషా పండితులే గాకుండా సబఅ మెఅల్లుఖాత్ కవుల వంటి వారు కూడ ఏకీభవిస్తూ ప్రసంశించినప్పుడు ఇంత గొప్ప ఆమోధయోగ్యమైన వాక్యములపై ఒక అజ్ఞాని, అవగాహన రహితుడు, తడిపొడి పదాలు పలుకేవాడు , లిఖిత విధానమే తెలియని, అరబి విజ్ఞాన వ్యాకరణము పరిచయము లేని ఒక వ్యక్తి, ఒక సాధారణ అరబ్బునితో సరిగా మాట్లాడే సామర్థ్యం లేని వ్యక్తి వ్యతిరేకించినచో ఆరోపణ అవుతుందా?. తమ శక్తి సామర్థ్యంను మించి మాట్లాడేవారు ఒక విధముగా స్వయముగా తమ అవివేకమును ప్రదర్శించువారు అవుతారు. భాషా పండితుల సాక్ష్యానికి వ్యతిరేకముగా, గొప్ప గొప్ప కవుల ఏకాభిప్రాయానికి భిన్నముగా లోపాలు ఎత్తి చూపడం నిజానికి తన అవివేకాన్ని, కుంచితత్వాన్ని చూపడమే అనబడుతుంది. ముందుగా ఇమాదొద్దీన్ ఫాద్రి గారు ఎవరైన ఒక అరబ్బుని ముందు ధార్మిక లేదా ప్రాపంచిక విషయంపై అరగంట వరకైన అరబి భాషలో మాట్లాడి చూపమనండి. తద్వారా అతనికి సాధారణమైన అరబి భాష అది కూడ అరబ్‌ల సాహిత్యము ప్రకారముగా మాట్లాడడం వస్తుందా రాదా అనే విషయం ప్రజలకు తెలిసిపోతుంది. ఎందునగా అతనిఇ అరబి భాష రాదనే విషయం మాకు ఖచ్చితముగా తెలుసు. అంతేగాకుండా ఎవరైన ఒక అరబ్బుని ముందు అరబి భాషలో అరబ్ సాహిత్యము ప్రకారం మాట్లాడమని సూచించినచో అతడు ఒక చిన్న వాఖ్యమును కూడ తెలుపలేడని, అజ్ఞానపు బురదలో చిక్కిపోవునని మేము ఖచ్చితముగా చెప్పగలము. ఒకవేళ నమ్మశక్యముగా లేనిచో పరీక్షించి చూడవచ్చును. ఇందుకై ఒకవేళ ఫాద్రి ఇమాదొద్దీన్ మమ్ము అభ్యర్థించినచో మేమే స్వయముగా ఒక అరబ్బుని పిలిపించి నిర్ణయిత తేదిలలో ఒక సభను ఏర్పాటు చేసి, ఆ సభకు అనుభవజ్ఞులైన హిందువులను, మరి కొంత మంది మౌల్వీలను ఆహ్వానించే బాధ్యతను మేము తీసుకుంటాము. కావున ఇమాదొద్దీన్ కూడ కొంత మంది క్రైస్తవులను తమ వెంటఆ సభకు తీసుకరావలెయును. అప్పుడు వారందరి ముందు ఇమాదొద్దీన్ గారికి ఒక చిన్న కథను తెలుపడం జరుగుతుంది వారుఆ కథను అక్కడే సభికుల ముందు అరబి భాషలో వినిపించవలెను. ఆ తరువాత అతనితో పోటి పడుతున్న అరబ్ వ్యక్తికి కూడ ఆ కథను వినిపించబడును, ఆపై వారు కూడ ఆ కథను అరబి భాషలో వినిపించును. ఆ తరువాత న్యాయ నిర్ణేతలు ఒకవేళ ఇమాదొద్దీన్ సరైన విధానంలో, స్పష్టముగా అరబ్ సాహిత్యము మేరకు ఆ కథనాన్ని వినిపించారని అభిప్రాయాన్ని తెల్పినచో అప్పుడు అరబ్‌లపై ఆరోపణలు చేయు అర్హత ఇమాదొద్దీన్‌కు ఉన్నదనుటలో ఎలాంటి ఆశ్చర్యం లేదని మేము అంగీకరిస్తాము. అంతేగాకా ఆ వేదికపైనే మేము అతనికి 50 రూపాయలను నగదు బహుమతిగా వారికి చెల్లించెదము. కాని ఆ సమయంలో ఒకవేళ ఇమాదొద్దీన్ స్పష్టమైన, సాహిత్య పరమైన ఉపన్యాసంనకు బదులుగా తన అసభ్య, కట్టుకథలను, పిట్ట కథలను వినిపించుటకు ప్రయత్నించిన లేదా తన అసమర్థతకు, అనర్హతకు భయపడి అసలు పోటిలోనే పాల్గొనే విషయాన్ని ఏ పత్రిక ద్వారా కూడ ప్రకటించనిచో అప్పుడు మేము లానతుల్లాహి అలల్ కాజిబీన్ అని కాకుండా మరేమి అనగలము. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఒకవేళ ఇమాదొద్దీన్ గారు ఈ పోటిలో రెండవ స్థానమును పొందినచో అప్పుడు కూడ అతడు ఏ అరబ్బుడినైన ఆరోపించే అర్హతను అతడు కోల్పోవును. అలా వారు అరబ్బుల ముందు సంభాషించలేని స్థితిలో ఉన్నందుకు ఇక ముందుకూడ అతడు మూగవాడి వలే వ్యవహరించవలసి ఉండును. అప్పుడు ఇలాంటి అనర్హుడి రచనలపై నమ్మకంను పెంచుకొని అరబ్‌ల నాయకుడిపై అవతరించి, అరబ్‌లోనే ఎంతో సాహిత్య మైనదని, స్పష్టమైనదని ప్రశంసించబడిన సాటిలేని ఆ వైభవోపైతమైన గ్రంథముపై ఆరోపణలు చేసినందుకు ఆ క్రైస్తవులు ఆర్యులపై వేల సిగ్గుచేటు, రెండువేల శపథాలు. ఆ గ్రంథ అవతరణతో మక్కా ద్వారపుపై వ్రేలాడదీసిన సబఅ మొఅల్లుక కూడ తొలిగించబడింది. ఆ కవిత్యంను వ్రాసినటువంటి కవులలో ఆ సమయంలో ప్రాణాలతో ఉన్నటు వంటి కవులుకూడ నిర్మొహమాటంగా ఆ గ్రంథమును విశ్వసించారు. (బరహీనే అహ్మదియ్య , రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 434, అనుబంధం 11).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకం “ హుజ్జతుల్ ఇస్లాం” లో క్రైస్తవులకు ప్రత్యేకించి ఫాద్రీలకు ఎంతో గొప్ప చాలెంజ్‌ను ప్రకటించారు. ఈ క్రమంలో హుజూర్ (అ) వారికి “ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటి ఇస్లాం తేజస్సు మరియు పవిత్ర ఖుర్‌ఆన్ తేజస్సు నేటికి స్థిరముగానే ఉన్నాయి. వాటిని చూపించడానికి మేము సిద్ధముగా ఉన్నాము ”అని తెలిపారు. అంతేగాకా హుజూర్ (అ) క్రైస్తవులను వాగ్వివాధానికి కూడ పిలిచారు. ప్రత్యేకించి ఫాద్రి ఇమాదొద్దీన్‌ను అతని పేరుతో పిలుస్తూ “ మోక్షం ఆకాక్షించువారు తప్పకుండా మా చాలెంజ్‌ను స్వీకరించాలి” అని పోటికి ఆహ్వానించారు.

హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇలా వ్రాసారు: “ఇక్కడ గుర్తుంచు కోవలసినదేమనగా, ఈ భవదీయుడితో పోటికి తలపడు వ్యక్తి ఒక ప్రముఖ, ప్రఖ్యాత, ప్రాచుర్యం కల్గినట్టి ఆంగ్లేయ ఫాద్రి అయి ఉండాలి. (దేశియ ఫాద్రిలు, బప్తిస్మం ఇచ్చు ఫాద్రిలై ఉండకూడదు,) ఎందుకనగా ఈ పోటి మరియు వాగ్వివాధముల ఉద్దేశము, ఫలిత ప్రభావంను ప్రజలకు తెలియ పర్చడం. కావున అందుకై ఇరు వర్గీయులు తమ తమ జాతిలో ప్రముఖ వ్యక్తులను ప్రతిపాదించాలి. ఆః గుణపాఠం కొరకు మరియు విజయ ఢంకంను మ్రోగించడం కొరకు ఈ పోటిలో ఫాద్రి ఇమాదొద్దీన్ లేదా ఫాద్రి ఠాకుర్ దాస్ లేదా మిష్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ క్రైస్తవుల వైపు నుండి పాల్గొనడం కూడ నాకు ఆమోదయోగ్యమే.” (హుజ్జతుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సం 6,పుట 63).

జంగే ముఖద్దస్ చర్చావేదికలో క్రైస్తవులు ఎదుర్కొన్న అవమానభరిత ఓటిమి గుర్తులను చెరిపి వేసుకోవడం కోసం ఫాద్రి ఇమాదొద్దీన్ “ తవజైనుల్ అఖ్వాల్” అనే ఒక పుస్తకాన్ని రచించాడు. అందులో ఖుర్‌ఆన్ మజీద్ సాహిత్యం, భాష ప్రావీణ్యంపై ఆరోపణలు చూశాడు. అంతేగాకా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర వ్యక్తిత్వంపై సిగ్గుపడే విధముగా దాడులు చేశాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ పుస్తకానికి సమాధానముగా “ నూరుల్ హఖ్ మొదటి భాగం”ను అరబి భాషలో రచించారు. ఆపై ఇలాంటి విశిష్టమైన, విపులీకరమైన అరబి రచనను ప్రచురించినచో వారికి 5వేల నగదు బహుమతి ఇవ్వబడుతుందని ఇమాదొద్దీన్ మరియు ఇతర ఫాద్రిలకు చాలెంజ్ ఇచ్చారు. మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: ఒకవేళ వారు ప్రచురించనిచో అనగా ఈ పోటి నుండి దూరముగా ఉంటూ,ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవమానించడం వీడకున్నచో వారిపై వేలాది శాపములు అని తెలిపారు. వ్యతిరేకులు సమాధానం ఇవ్వకుండా మైదానంను వీడి పారిపోయినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫాద్రి ఇమాదొద్దీన్‌ను గూర్చి ఈ విధముగా తెలిపారు:

“ఇక మిగిలినది ఫాద్రి ఇమాదొద్దీన్. నూరుల్ హఖ్‌కు సమాధానం ఇవ్వనందుకు అతని మరియు అతని సోదరుల మెడలో వేలాది శపనార్థాలు, అవమానాలు వ్రేలాడబడ్డాయి.”

(అన్వారుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 60).

# జుమా ప్రసంగము

ఉహద్ యుద్ధం సందర్భమున ఇబ్నే ఖమియ్యా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను అమరుడిని చేసి, అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమరుడిని చేశానని భావించాడు. అందుకే అతడు ఖురైష్‌ల వద్దకు చేరుకొని వారితో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చాను అని అన్నాడు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ అమరుడు కాగానే వారి వద్ద ఉన్న పతాకంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికు ఇచ్చారు.

ఉహద్ యుద్ధం రోజున అన్యారాధుల పతాకంను తల్హా బిన్ అబూ తల్హా పట్టుకొని హజ్రత్ అలీ రజిను రెచ్చగొట్ట సాగాడు. అందుకు హజ్రత్ అలీ రజి ఒక్కసారిగా అతడిపై దాడి చేసి అతడిని నేలకూల్చాడు. ఫలితముగా అతడు తల్లడిల్లుతూ ప్రాణాలు వదిలాడు. అలా హజ్రత్ అలీ రజి అన్యారాధుల పతాకం పట్టుకున్న వారందరిని ఒకరి తరువాత ఒకరిని నేలకూల్చుతు పోయారు.

ఓ రసూలుల్లాహ్! అతనిని ఎదురించుటకు నేను వెళ్ళుచున్నాను అని హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి విన్నవించుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తమ ఖడ్గాన్ని అనుగ్రహిస్తూ, వారి తలకు తలపాగా చుట్టారు, ఆపై ఓ అల్లాహ్! అతనికి అనగా అమర్ బిన్ అబ్దేవుద్‌కు వ్యతిరేకముగా అలీకి సహకరించుము అని దుఆ చేశారు.

"ఖైబర్ యుద్ధంలో హజ్రత్ అలీరజికు అవకాశం లభించినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ రోజున "ఈ రోజు నేను, అల్లాహ్‌ను అభిమానించే, అల్లాహ్ అభిమానించే మరియు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తికి నా ఖడ్గమును అనుగ్రహించెదను" అని ప్రకటన చేశారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా నుండి తిరిగి వచ్చిన సుమారు 5 నెలల తరువాత ఒక నిర్ణయానికి రావడం జరిగింది. అదేమనగా, మదీనాకు కొన్ని మైళ్ళ దూరంలోనే యూదులకు చెందిన ఖైబర్ ప్రాంతం గలదు. అక్కడి నుండి సులువుగా మదీనాపై దాడి చేయవచ్చును. కావున ఆ ప్రాంతంలో ఉన్నటువంటి యూదులను అక్కడి నుండి వెళ్ళగొట్టాలి అని తీర్మాణించుకున్నారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజితో " మిమ్ములను బాధ మరియు ఇబ్బందులకు గురి చేయ్యి ఏ వస్తువు నేను మీకివ్వను, కేవలం శుభము, అనుగ్రహము కలిగించునట్టి వాటినే నేను మీకు ఇచ్చెదను.అదే విధముగా మీరు స్వయంగా బాధ్యత తీసుకోదలచినచో అట్టి బాధ్యతను కూడ నేను మీకు ఇవ్వను. అడిగి తీసుకొనుటకు ప్రయత్నించినను ఇవ్వను " అని స్పష్టముగా తెలిపారు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హువైరిస్ బిన్ నుఖైయ్యద్‌ను హత్య చేయాలని ఆదేశించారు. ఎందుకనగా అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కాలో బాధ పెట్టేవాడు. వారి(స)ను దుఃఖమునకు గురి చేయుటకు హెచ్చుమీరిన మాటలు మాట్లాడుతు, కించపరిచేవాడు.

హునైన్ యుద్ధము హిజ్రి ఎనిమిదవ సం॥ షవ్వాల్ నెలలో సంభవించినది. హదీసులలో ఇట్లు గలదు. హునైన్ సందర్భమున ముహాజిర్ల పతాకము హజ్రత్ అలీ రజి వద్ద వుండెను. హునైన్ యుద్ధము భీకరంగా జరుగుతుండగా అవిశ్వాసుల తీవ్ర దాడుల వలన హుజూర్ సల్లం వెంట అతి కొద్ది మంది అనుచరులు మాత్రమే మిగిలి పోయారు ఆ కొద్ది అనుచరులలో హజ్రత్ అలీ రజి కూడ ఉన్నారు.

ఒక సందర్భమున హజ్రత్ అలీ రజి గురించి ప్రజలు ఫిర్యాదు చేసిరి. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించుటకు మాలో నిలబడిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు నేను విన్నాను. ఓ ప్రజలారా! మీరు అలీ రజి గురించి ఫిర్యాదు చేయకండి. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ ఉనికి పట్ల అతడు చాలా భయపడుతాడు. లేదా ఇట్లనిరి. అతని గురించి ఫిర్యాదు చేయు విషయము వలన దైవ మార్గములో అతడు చాలా భయపడుతాడు.

నమాజ్ తర్వాత నేను అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇది రషీద్ అహ్మద్ తండ్రి ముహమ్మద్ అబ్దుల్లాహ్ రబ్వా గారిది. వీరు అరబి డెస్క్ మురబ్బి అయిన మన తాహిర్ నదీమ్ గారి తండ్రి. 28 అక్టోబర్ తేదీన 76 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 11 డిసంబర్ 2020, (11 ఫతహ్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. నేడు మరియు రాబోవు మరి కొన్ని జుమా ప్రసంగాల వరకు కూడ కూడ ఈ పరంపరయే కొనసాగును. ఇన్షా అల్లాహ్.

ఉహద్ యుద్ధం సందర్భమున ఇబ్నే ఖమియ్యా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను అమరుడిని చేసి, అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమరుడిని చేశానని భావించాడు. అందుకే అతడు ఖురైష్‌ల వద్దకు చేరుకొని వారితో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హతమార్చాను అని అన్నాడు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ అమరుడు కాగానే వారి వద్ద ఉన్న పతాకంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజికు ఇచ్చారు. అలా హజ్రత్ అలీ రజి మరియు ఇతర ముసల్మానులందరు కలసి చివరి వరకు ఆ యుద్ధాన్ని కొనసాగించారు. (అస్సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 529, ఘజ్వాయే ఉహద్, ముఖ్తల్ ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మరొక కథనములో ఈవిధముగా గలదు. ఉహద్ యుద్ధం రోజున అన్యారాధుల పతాకంను తల్హా బిన్ అబూ తల్హా పట్టుకొని హజ్రత్ అలీ రజిను రెచ్చగొట్ట సాగాడు. అందుకు హజ్రత్ అలీ రజి ఒక్కసారిగా అతడిపై దాడి చేసి అతడిని నేలకూల్చాడు. ఫలితముగా అతడు తల్లడిల్లుతూ ప్రాణాలు వదిలాడు. అలా హజ్రత్ అలీ రజి అన్యారాధుల పతాకం పట్టుకున్న వారందరిని ఒకరి తరువాత ఒకరిని నేలకూల్చుతు పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల ఒక సైనిక బృందాన్ని పసిగట్టి ఆ బృందంపై దాడి చేయమని హజ్రత్ అలీరజికు సూచించారు. అందుకు హజ్రత్ అలీరజి అమర్ బిన్ అబ్దుల్లాహ్ జమీఉ ను హతమార్చి ఆ సైన్యాన్ని చెల్లా చెదరు చేశారు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీరజిను అవిశ్వాసుల మరో సైన్యంపై దాడి చేయమని ఆదేశించారు. హజ్రత్ అలీరజి షైబ బిన్ మాలిక్‌ను హతమార్చెను. అందుకు హజ్రత్ జిబ్రాయీల్ (అ) ఓ రసూలుల్లాహ్ ! నిశ్చయముగా ఇతడు సానుభూతికి అర్హుడు అని తెలిపెను. అనగా హజ్రత్ అలీ రజిను గూర్చి తెలిపెను. అందుకు హుజూర్ (స) అవును, అలీ రజి నాకు సంబంధించిన వాడు, నేను అలీ రజికి సంబంధించిన వాడను అని సమాధానం ఇచ్చారు. అందుకు జిబ్రాయిల్ (అ) నేను మీ ఇరువురికి సంబంధించిన వాడను అని అన్నాడు.

(షరఅ అల్లామా జర్కాని అలల్ మవాహిబు లిలద్దునియా సంపుటి 2, పుట 409, బాబ్ ఘజ్వాయే ఉహద్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)(తారీఖే తబ్రీ, సంపుటి 3, ఉట 68, బాబ్ ఘజ్వా ఉహద్, దారుల్ ఫికర్ లిత్తబఅతు వ నషర అత్తౌజిఅ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు: ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలి అనుచరులు చెల్లా చెదురైనప్పుడు యుద్ధం ముగిసిన తరువాత నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అమరుల మృతులలో వెదుకసాగాను. కాని హుజూర్ (స) వారిలో కనిపించలేదు. అప్పుడు నేను "దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పారిపోయేవారు కాదు. పైగా వారు నాకు మృతులలో కూడ కనిపించలేదు. అనగా బహుశా అల్లాహ్ మాపట్ల అసంతృప్తిగా ఉన్నాడు కావచ్చును, అందుకే తన ప్రవక్తను తన వద్దకు తీసుకపోయాడు, కావున నేను అమరుడిని అయ్యే వరకు పోరాడుతూ ఉండడమే నా శ్రేయస్సు అని " భావించాను. అప్పుడు నేను నా ఖడ్గపు ఒరను ముక్కలు చేసి అవిశ్వాసులపై బలంగా దాడిచేయడం ప్రారంభించాను. ఫలితముగా వారు చెల్లా చెదరు కాసాగారు. అప్పుడు వారి మధ్యలో నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించారు.(ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 94, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ లిత్తబాఅతు వ నషర్ అత్తవాజిఉ బెహ్‌రూత్ 2003)

ఈ ప్రేమానురాగాల పరంపర బాల్యం నుండే ప్రారంభమైనది. ప్రతి

సందర్భములో అది తన ఆదర్శమును చూపసాగింది. ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడిన విషయాన్ని గూర్చి మరొక కథములో ఈ విధముగా గలదు: హ్రజత్ సుహైల్ బిన్ సఅద్ రజిను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడిన విషయంను గూర్చి అడిగి తెలుసుకోగా, అందుకు వారు మీరు నన్ను అడుగుచున్నారా! అయితే వినండి అని ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయమును ఎవరు కడిగారు?, నాకు అనగా ఆ గాయాన్ని కడుగుటకు ఎవరు నీళ్ళు పోశారు?, ఎవరు మందు రాసారు? అనే దృశ్యాలు ఇంకా నా కన్నుల ముందే కదలాడుచున్నాయి, ఆ విషయాలన్ని నాకు బాగుగా గుర్తున్నాయి. హ్రజత్ సుహైల్ రజి మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయమును వారి కుమార్తె హ్రజత్ ఫాతిమా రజియల్లాహు తాలా అన్హా కడుగుచుండగా, హ్రజత్ అలీ రజి చెంబుతో నిళ్ళు పోశారు. నీళ్ళు పోస్తుండగా రక్తం ఇంకా అధికముగా కారుచునందున ఆ దృశ్యాన్ని గమణించిన హ్రజత్ ఫాతిమా ఒక బస్తాను చింపి దానిని కాల్చి, ఆ గాయంపై అతికించారు, అప్పుడు రక్తం కారడం ఆగిపోయింది. ఆ రోజు హుజూర్ (స) ముందు దంతము కూడ ఒకటి విరిగి పోయినది. చెంపలు కూడ గాయాలైనాయి, హుజూర్ (స) కవచపు ఒక మొన హుజూర్ (స) తలకు గ్రుచ్చుకున్నది.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ మా అసాబ అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం మినల్ జరాహ్ యౌమి ఉహద్, హదీస్ సంఖ్య 4075).

హ్రజత్ సయీద్ బిన్ ముసయ్యబ్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: ఉహద్ యుద్ధంలో హ్రజత్ అలీ రజికు 16 గాయాలైనాయి.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 93, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003).

“కష్టాల తరువాత శుభముల ఖజాన దాగి ఉంటుంది” అనే అంశంను గూర్చి ప్రస్తావించూ హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఇలా తెలిపారు: “ హ్రజత్ అలీ రజి ఉహద్ యుద్ధం నుండి తిరిగి వచ్చి తన ఖడ్గమును హ్రజత్ ఫాతిమా రజికు ఇస్తూ ఈ ఖడ్గము ఈ రోజు చాలా పనికి వచ్చింది, కావున దీనిని కడిగి పెట్టుము అని అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అలీ రజి మాటలు విని ఓ అలీ! రజి కేవలం నీ ఒక్క ఖడ్గమే కాదు, ఈ రోజు అనేక మంది మీ సోదరుల ఖడ్గాలు కూడ వాటి ప్రతాపాన్ని చూపించాయి అని అన్నారు. ఆపై హుజూర్ (స) ఆరు లేదా ఎడుగురు అనుచరుల పేర్లను కూడ ప్రస్తావించి, వారి ఖడ్గాలు కూడ నీ ఖడ్గం కంటే తక్కువ ప్రతాపాన్ని ఏమి చూపించలేదు అని అన్నారు.” (మసాయిబ్ కే నీచే బర్కతోంకే ఖజానే మఖ్ఫి హెూతే హైం. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పుట 59)

చివరికి ఆ కష్టాలను ఎదుర్కొంటు ముందుకు వెళ్ళినందుకే వారిని విజయం వరించింది.

ఖందఖ్ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం, షవ్వాల్ మాసంలో జరిగింది. ఆ సమయంలో అవిశ్వాసులు తమ సైన్యంతో మదీనాను చుట్టుముట్టి, మూకుమ్మడిగా మదీనాపై ఒక్కసారిగా దాడి చేయాలని వారి నాయకులు నిర్ణయించుకున్నారు.కాని మదీనా చుట్టు పెద్ద పెద్ద గోతులు త్రవ్వి ఉన్నందున అవిశ్వాసులు నాయకులు తమ గుర్రాలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరుల వద్దకు చేర్చుట కోసం ఆ గోతులలో చిన్నపాటి గోతి కోసం అన్వేషించ సాగారు. కాని వారికి అలాంటి చిన్న గోతి ఎక్కడ దొరకలేదు. అందుకు వారు “ అరబ్‌లో నేటి వరకు ఇలాంటి ఎత్తుగడలు ఎవరు వేయలేదు అని” చర్చించుకోసాగారు. అప్పుడు వారికి ఒకరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఒక ఫార్శి దేశస్తుడు ఉన్నాడు. అతడే ఈ సలహాను ఇచ్చి ఉంటాడు అని తెలుపగా, అందుకు వారు అనగా ఆ అవిశ్వాసులు అవును ఇది ఖచ్చితముగా ఆ ఫార్శియుడి ఎత్తుగడే అని ఏకీభవించారు. అలా అన్వేషిస్తూ అన్వేషిస్తూ ముసల్మానుల దృష్టికి రాని మరో మార్గం వరకు ఆ అవిశ్వాసులు చేరుకున్నారు. అప్పుడు ఇక్రమా బిన్ అబూ జహల్, నౌఫిల్ బిన్ అబ్దుల్లాహ్, జురార్ బిన్ ఖత్తాబ్, హుబైరహ్ బిన్ అబూ వహబ్, అమర్ బిన్ అబద్దుద్ ఆ ప్రాంతం నుండి మదీనాలోకి ప్రవేశించారు. ఆపై అమర్ బిన్ అబ్దివుద్ ఈ పద్యాన్ని చదువుతూ ముసల్మానులను రెచ్చగొట్టాడు:

వలఖద్ బహిహ్తు మినన్నిదాఇ – లి జమ్ఇహిం హల్ మిన్ ముబారిజ్

అనగా వారిని పిలుస్తూ పిలుస్తూనా గొంతే బొంగురు పోయింది. పోటి పడుటకు ఎవరైన ఉన్నారా?. అందుకు సమాధానంగా హ్రజత్ అలీ రజి ఈ పద్యాన్ని చదివారు:

లా తఅజలన్న ఫఖద్ అతాక – ముజీబు సౌతిక ఫైరు ఆజిజ్
ఫి నియ్యతిన్ వ బసీరతిన్ – వస్సిద్ఖు మన్జా కుల్లి ఫాఇజ్
ఇన్ని లఅర్జు అన్ ఉఖీమ – అలైక నాఅహితల్ జనాఇజ్
మిన్ జర్బతిన్ నజ్లాఅ యబ్ఖా – జిక్రుహా ఇందల్ హజాహిజ్

అనగా: నీవు ఏ మాత్రం తొందరపడకు, నీ పిలుపుకు సమాధానం ఇచ్చేవాడు నీవద్దకు చేరుకుంటున్నాడు. అతడు నిస్సహాయతను, బలహీనతను ప్రదర్శించేవాడు కాదు. గట్టి సంకల్పంతో, పూర్తి ముందు చూపుతో వస్తున్నాడు. మైదానంలో పాదాలను కదలించకుండా నిలకడగా ఉండడమే ప్రతి ఒక్కరి విజయం సాధనకు మోక్ష మార్గమవును. నేను నీపై, మృతులపై రోధించువారిని ప్రోగు చేయుదును అనేగట్టి నమ్మకాన్ని కల్గి యున్నాను. ఎంతగా గాయపర్చుదుననగా ఇతర యుద్ధాలలో కూడ దీని గురించి చర్చించుకుంటారు.

ఓ రసూలుల్లాహ్! అతనిని ఎదురించుటకు నేను వెళ్ళుచున్నాను అని హ్రజత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి విన్నవించుకోగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తమ ఖడ్గాన్ని అనుగ్రహిస్తూ, వారి తలకు తలపాగా చుట్టారు, ఆపై ఓ అల్లాహ్! అతనికి అనగా అమర్ బిన్ అబ్దేవుద్‌కు వ్యతిరేకముగా అలీకి సహకరించుము అని దుఆ చేశారు. హ్రజత్ అలీరజి వారిని ఎదుర్కొనుటకు వెళ్ళారు, ఇరువురు పోటి పడుటకు పరస్పరం సమీపానికి చేరుకున్నారు. వారి ఇరువురు పోటి పడుచున్నప్పుడు వారి మధ్యలో దుమ్ము లేచింది. హ్రజత్ అలీ రజి అతడిపై దాడి చేసి అతనిని హతమార్చారు. ఆపై అల్లాహ్ అక్బర్ అని నినాదించారు. అప్పుడు హ్రజత్ అలీ రజి అతడిని హతమార్చాడు అని మాకు నమ్మకం కల్గింది. అతని మిత్రులు అతడి మరణాన్ని చూసి భయంతో వెనుదిరిగి పారిపోయారు. వారి వద్ద గుర్రాలు ఉండడం వలన వారు తమ ప్రాణాలను కాపాడుకోగలిగారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్, రజి ఎం.ఏ పుట 573)(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పుట 283, ఘుజ్వతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్ ఖందఖ్ వ హియ ఘుజ్వతుల్ అహ్జాబ్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996)(అల్ బదాయా వన్నిహాయ, సంపుటి 2, భాగం 2, పుట115, ఘుజ్వతుల్ ఖందఖ్ వ హియ ఘుజ్వతుల్ అహ్జాబ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001).

ఈ ఘటనను గూర్చి ఇంకా వివరముగా హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈవిధముగా తెలిపారు: అమర్ ఎంతో గొప్ప యుద్ధ వీరుడు, అతనికి ఉన్నటు వంటి ధైర్యానికి అతడొక్కడే వెయ్యి మంది సైనుకులకు సమానం అని అతడు భావించేవాడు. అతడు బదర్ యుద్ధంలో ఓటమిపాలై ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో వెను తిరిగి పోయినందున అతడు గుండెలలో ముసల్మానులకు వ్యతిరేకముగా ఈర్ష్య దేశ్వాలు రగలిపోసాగాయి, పైగా ప్రతీకారం తీర్చుకొవాలనే ఉత్సాహంతో ఉన్నాడు. కావున అతడు మైదానంలోకి వచ్చి రాగానే ఎంతో అంహకారం, గర్వంతో నన్ను ఎదురించుటకు ఎవరైన ఉన్నారా? అని ముబారిజా కొరకు పిలుపునిచ్చాడు. కొందరు అనుచరులు అతనితో తలపడుటకు వెనుకడుగు వేయసాగారు, కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో హ్రజత్ అలీ రజి అతనిని ఎదుర్కొనుటకు ముందుకు సాగారు. ఫలితముగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి తన ఖడ్గమును అనుగ్రహిస్తూ, వారి కొరకు దుఆ చేశారు. హ్రజత్ అలీ రజి ముందుకు వెళ్ళి అమర్‌తో “ ఖురైష్‌లు నీతో ఒకవేళ రెండు విషయాలు విన్నవించుకున్నచో, వాటిలో ఒక దానిని తప్పకుండా ఆచరిస్తాని నీవు వాగ్ధానం చేసినట్లుగా నేను విన్నాను” అని ప్రశ్నించగా, అందుకు అమర్ “ అవును నేను వాగ్ధానం చేశాను” అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హ్రజత్ అలీ రజిఅతనితో “అయితే నీవు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి ముసల్మానుడివి కమ్ము, ఫలితముగా దేవుని అనుగ్రహాలకు వారసుడివి అవుతావు” అని తెలిపారు. అందుకు అమర్ “అలా ఎన్నడు జరుగదు” అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హ్రజత్ అలీ రజి ఒకవేళ నీవు ఆ మాటను వినని చో అయితే రమ్ము, నాతో పోటి పడుము అని ముబారిజాకు పిలిచారు. అందుకు అమర్ నవ్వుకుంటూ, ఒకరు నాముందు ఈ విధముగా నిలబడి నన్నే పోటికి రమ్మని రెచ్చగొడుతారని నేను ఎన్నడు ఊహించలేదు అని అన్నాడు. ఆపై అతడు హ్రజత్ అలీ రజి పేరును, పుట్టు పూర్వత్తరాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. వాటిని గూర్చి వివరించగా, ఓ నా సోదరుడి కుమారా!, నీవు ఇంకా చిన్న పిల్లవాడివి. నేను నీ రక్తాన్ని కార్చాలని భావించడం లేదు మీలో ఎవరైన పెద్దవారు ఉన్నచో వారిని పంపించుము అని అన్నాడు. అందుకు హ్రజత్ అలీ రజి “ నీవు నా రక్తాన్ని చిందించకూడదని ఆలోచిస్తున్నావు, కాని నేను మాత్రం నీ రక్తాన్ని చిందించుటకు ఏ మాత్రం ఆలస్యం చేయను ” అని సమాధానం ఇచ్చారు. అందుకు అమర్ ఆవేశంతో గుర్రంపై నుండి క్రిందికి దూకాడు, ఆపై తాను వెనుదిరిగి పారిపోకుండా ఉండడం కోసం తన గుర్రపు కాళ్ళను ఖడ్గంతో నరికి వేశాడు. ఆపై రగులుచున్న నిప్పు కణం వలే పిచ్చివాడిలా హ్రజత్ అలీ రజి వైపు పరుగులు తీసి, ఎంతో బలంగా ఖడ్గపు దాడి చేశాడు, దాడిని అడ్డుకోబోయిన హ్రజత్ అలీ రజి ఢాలు రెండుగా చీలిపోయింది. ఆ ముక్కల మధ్యలో నుండి ఖడ్గపు కొన హ్రజత్ అలీ రజి నుదిటిపై తగిలింది. ఫలితముగా కొద్ది మేరకు వారి నోసలుకు గాయమైనది. కాని వెంటనే హ్రజత్ అలీ రజి తేరుకొని, అల్లాహు అక్బర్ అనే నినాదంతో చాలా బలంగా ఖడ్గపు దాడి చేయగా, అతడు తనను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగానే అలీ రజి ఖడ్గము అతని చాతి నుండిక్రిందికి దిగుతూ అతనిని రెండు ముక్కలు చేసింది. అందుకు అమర్ వెంటనే క్రింద పడి కోట్టుమిట్టాడుతూ చివరికి ప్రాణాలు విడిచాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 588-589).

అమర్ బిన్ అబ్దేవుద్ చనిపోయిన తరువాత అవిశ్వాసులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి “ అతడి శవాన్ని 10వేల దిర్హములకు కొనుగోలు చేస్తాము” అని సందేశం పంపించారు, అందుకు హుజూర్ (స)“ మేము మృతుల శవాలకు వెల కట్టము, ఉచితముగానే తీసుకపోండి” అని అనుమతినిచ్చారు.

(అల్ బదాయతు వ న్నిహాయతు, సంపుటి 2, భాగం 4, పుట 116, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా ప్రాంతీయులతో సంధి చేసుకున్నప్పుడు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి వారి మధ్యలో ఒక ఒప్పందంను వ్రాసారు: అందులో వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని వ్రాయగా, అందుకు అవిశ్వాసులు ముహమ్మద్ రసూలుల్లాహ్ అని వ్రాయకుము, ఎందుకనగా మా దృష్టిలో వారు సందేశహరులై అయినచో మేము వారితో పోరాడేవారము కాదు అని అన్నారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పదాలను చెరిపివేయుము అని హజ్రత్ అలీరజిను ఆదేశించారు. అందుకు హజ్రత్ అలీ రజి నేను ఆ పదాలను చెరిపివేయలేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తాలతో ఆ పదాలను చెరిపి వేశారు. ఆపై హుజూర్ (స) మరియు హుజూర్ (స) అనుచరులు మక్కాలో మూడు రోజుల పాటు బస చేయుదురని, ఆ సమయంలో తమ ఆయుధాలను జల్బాబాన్‌లో దాచుకొని వెళ్ళేదరని అని ఒప్పందం చేసుకున్నారు. అందుకు అనుచరులు జల్బాబాన్ అంటే ఏమిటి? అని ప్రశ్నించగా, ఖడ్గాన్ని మరియు దాని ఒరను కనిపించకుండా దాచి పెట్టు సంచి అని సమాధానం ఇచ్చారు.

(సహి బుఖారి కితాబుస్సులాహ్, బాబ్ కైఫ యుక్‌తబు హాజా: మా స్వాలహ ఫులానిన్ వఫులానుబ్‌ను ఫులానిన్ వ ఇన్ లం యన్‌సుబ్‌హు ఇలా ఖబీలతిహి అవ్ నసబిహి, హదీస్ 2698, ఉర్దు అనువాదం, సహి బుఖారి, సంపుటి 5, పుట 12-13, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా).

ఈ ఘటనను కూడ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు వివరముగా ఇలా తెలిపారు: హుదేబియా సందర్భములో సంధి కుదుర్చుకొనుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సమావేశంలో కూర్చున్నప్పుడు అవిశ్వాసులు సంధికి కావలసిన నిబంధనలు ఒక్కొక్కటిగా తెలుపసాగారు, ఆ సమయంలో అనుచరులు తమ గుండెలలో నిప్పును రాజేసుకొని కూర్చున్నారు. 20 సంవతసరాలుగా వారు ముసల్మానులపై చేస్తున్న దౌర్జన్యపు దురాగతాలు ముసల్మానులలో మంటలు రేపసాగాయి, వారి ఖడ్గాలు కూడ ఒరలలో నుండి బయటికి రావడానికి సిద్ధముగా ఉన్నాయి. ఇస్లాంపై వారు చేస్తున్న దౌర్జన్యాలకు ప్రతీకారం తీర్చుకోవడానికి వారు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసుల ప్రతి షరతును ఆమోదిస్తు వస్తున్నారు. మొదట వారు రండి మనం సంధి చేసుకుందాము అని పిలువగానే అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, మేము కూడ సంధి చేసుకుంటాము అని ముందుకు వచ్చారు. ఆ తరువాత వారు ఈ సంవత్సరం మీరు ఉమ్రా చేయకూడదు అని తెలుపగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, ఈ సంవత్సరం మేము ఉమ్రా చేయము అని అంగీకరించారు. ఆ తరువాత మరల వారు మంచిది, ఒకవేళ మీరు వచ్చె సంవత్సరం ఉమ్రాకు వచ్చినచో మీరు మక్కాలో కేవలం మూడు రోజులు మాత్రమే ఉండాలి అని తెలుపగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది, ఈ నిబంధన మాకు బాగా నచ్చింది అని అంగీకారం తెలిపారు. ఆ తరువాత వారు మీరు ఆయుధాలతో మక్కాలోకి ప్రవేశించ కూడదు అని తెలుపగా, అందుకు హుజూర్ (స) మంచిది మేము ఆయుధ రహితముగానే మక్కాలోకి ప్రవేశిస్తాము అని అంగీకారం తెలిపారు. ఒకవైపు సంధికి షరతులు నిర్ణయించబడుచున్నాయి. మరోవైపు అనుచరుల గుండెలు ఆవేశంతో రగిలిపోతున్నాయి. కాని ఏమి చేయలేని పరిస్థితి. ఒప్పందాలు అన్ని పూర్తి అయ్యాక వాటిని వ్రాసుకోవడం కోసం హజ్రత్ అలీ రజిను ఎన్నుకున్నారు. వారు రజి ఒప్పంద పత్రము వ్రాయడానికి ముందు ఈ ఒప్పందం ముహమ్మద్ రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం )మరియు వారి అనుచరుల వైపు నుండి మక్కాకు చెందిన ఫలాం ఫలాం నాయకులు మరియు మక్కా ప్రజల వైపు నుండి అని వ్రాసారు. అందుకు అవిశ్వాసులు కోపద్రికులై మేము ఆ పదాలను ఏమాత్రం భరించము, ఎందుకంటే మేము ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను దైవ ప్రవక్తగా స్వీకరించడం లేదు అని అన్నారు. ఒకవేళ మేము అంగీకరించినచో ఈ యుద్ధాలు ఎందుకు చేస్తాము అని ఎదరు ప్రశ్నించారు. మేము వారితో కేవలం ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ స్థాయిలోనే ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నాము అంతేగాని ముహమ్మద్ రసూలుల్లాహ్ స్థాయిలో కాదు, కావున ఆ పదాలను చెరిపివేయమని కోరారు. ఆ సమయంలో అనుచరులు కోపంతో ఊగిపోయారు, వారి ఉద్రేకానికి హద్దులు లేకుండా పోయాయి. కావున వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక వారి షరతును అంగీకరించరు అని, ఇక మేము వారితో యుద్ధం చేసి మా మనస్సులో ఉన్న ఆవేశానికి ప్రతీకారం తీర్చుకుంటాము, ఇందుకు అల్లాహ్ తాలా ఒక అవకాశాన్ని కల్పించాడు అని అనుచరులు ఆలోచించ సాగారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరు చెప్పునది కూడ సరైనదే, కావున ఆ పదాలను ఒప్పంద పత్రములో నుండి చెరిపి వేయుము అని హజ్రత్ అలీరజిను ఆదేశించారు. హజ్రత్ అలీ రజి కూడ వినయ విధేయతలలో ఎంతో ఉన్నత స్థాయి ఆదర్శమును ప్రదర్శించిన వారు, అలాంటి వారి మనస్సు కూడ తొక్కిసలాడింది. వారి కన్నులలో నుండి కన్నీరు కారసాగాయి. వారు ఇలా అన్నారు : ఓ రసూలుల్లాహ్! ఈ పదాలను చెరిపివేయడం నా వల్ల కాదు అని సమాధానం ఇచ్చారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అయినచో ఆ పత్రమును తీసుకరమ్ము అని ఆ పత్రమును తీసుకొని ఎక్కడైతే రసూలుల్లాహ్ అని వ్రాసి ఉన్నదో ఆ పదాలను తమ స్వహస్తాలతో చెరిపి వేశారు.

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 20, పుట 379-381, జుమా ప్రసంగం డిసంబర్ 8, 1939).

ఖైబర్ యుద్ధం హిజ్రి 7వ సంవత్సరం ముహర్రం మరియు సఫర్ మాసాలలో జరిగింది. ఈ యుద్ధంను గూర్చి సహి ముస్లింకు చెందిన ఒక పెద్ద కథనము ఈ విధముగా ఉన్నది: హజ్రత్ సల్మా బిన్ అక్‌వా ఇలా ఉల్లేఖించారు: మేము ఖైబర్ ప్రాంతానికి చేరుకోగా, ఖురైష్‌ల నాయకుడు మర్‌అబ్ తన ఖడ్గాన్ని గాల్లోకి విసురుతూ ముందుకు దూకుతు " నేను మర్‌అబ్‌ను, ఆయుధాలు గలవాడిని, ధైర్యవంతుడను, అనుభవజ్ఞుడను, నేను యుద్ధం ప్రారంభించినచో నిప్పురవ్వలు మిరుమిట్లు గొల్పువిషయం అనగా చాలా సహసవంతుడను అని ఖైబర్‌కు కూడ తెలుసు" అంటూ తనను తాను పరిచయం చేసుకున్నాడు. కథకుడు ఇలా తెలిపారు: అందుకు అతనికి పోటీగా మా పిన్నాన్న ఆమిర్ ముందుకు వచ్చి "నేను ఆమిర్‌ను, ఆయుధాలు గలవాడను, ధైర్యవంతుడను, ఆపదలతో ఆడుకునేవాడిని అనే విషయం ఖైబర్‌కు తెలుసు " అని తనను తాను పరిచయం చేసుకున్నారు. మరల కథకుడు ఇలా తెలిపారు: ఇరువురు ఖడ్గాలతో దాడులు చేసుకోసాగారు, మర్‌అబ్ ఖడ్గపు దాడి ఆమిర్ ఢాలుపై పడింది, ఆమిర్ ఢాలు క్రింది నుండి మర్‌అబ్‌పై దాడి చేయుటకు ప్రయత్నించు సమయంలో ఆమిర్ ఖడ్గమే ఆమిర్‌కు తగిలింది, ఫలితముగా వారి నరాలు తెగి వారు అమరు లైనారు. సల్మా మరల ఇలా తెలిపారు: నేను అక్కడి నుండి బయలు దేరుచుండగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో కొందరు " ఆమిర్ ప్రయత్నం వృధా అయిపోయినది. వారు తమను తామే హతమార్చు కున్నారు'' అని చర్చించుకోసాగారు. వారి మాటలు విని నేను ఏడ్చుకుంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! ఆమిర్ ప్రయత్నం వృధా అయిపోయిందా? అని విన్నవించుకోగా, అందుకు అలా ఎవరు అన్నారు? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించారు. అప్పుడు నేను మీ అనుచరులలో కొందరు అంటున్నారు అని సమాధానం ఇచ్చాను అందుకు హుజూర్ (స) ఇలా ఎవరు మాట్లాడినా తప్పుగా మాట్లాడారు. ఆమిర్ కొరకు రెట్టింపు ప్రతిఫలము గలదు అని ధైర్యాన్నిచ్చారు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను తీసుకరమ్మని నన్ను పంపారు. ఆ సమయంలో హజ్రత్ అలీ రజికు కన్నులు వచ్చాయి. హుజూర్ (స) ఇలా తెలిపారు: అల్లాహ్ మరియు అతని ప్రవక్తను ప్రేమించు, అభిమానించు వ్యక్తికి ఈ రోజు నేను పతాకంను ఇస్తాను అని ప్రకటించారు. మరల కథకుడు ఇలా తెలిపారు: నేను హజ్రత్ అలీ రజి వద్దకు చేరుకొని వారిని తీసుకొని వచ్చాను. వారికి కన్నులు వచ్చాయి. అనగా అనారోగ్య కారణంగా వారి కన్నులు ఉబ్బుకొచ్చాయి. అలా నేను హజ్రత్ అలీ రజిను తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాను. అప్పుడు హుజూర్ (స) వారి కన్నులలో తమ ఉమ్మును వ్రాయగా ఆ కన్నులు స్పష్టముగా కనిపించ సాగాయి. హుజూర్ (స) హజ్రత్ అలీ రజికు పతాకంను ఇచ్చారు. అప్పుడు మర్‌అబ్ మరల " నేను మర్‌అబ్‌ను, ఆయుధాలు గలవాడిని, ధైర్యవంతుడను, అనుభవజ్ఞుడను, నేను యుద్ధం ప్రారంభించినచో నిప్పురవ్వలు మిరుమిట్లు గొల్పుతాయి అనగా చాలా సహసవంతుడను అరు విషయం ఖైబర్‌కు కూడ తెలుసు" అంటూ తనను తాను పరిచయం చేసుకున్నాడు. అందుకు హజ్రత్ అలీ రజి ఈ పద్యాన్ని చదివి వినిపించారు:

అనా అల్లజి సమ్మత్‌ని ఉమ్మి హైదరహ్,
కలైసి ఘాబాతిన్ కరీహిల్ మన్‌జరహ్
ఊఫీహిము బిస్సాఇ కైలసన్‌దరహ్

నాకు మా అమ్మ హైదర్ అని నామకరణం చేసింది. అడివిలో ఉన్న భీకరించు సింహం వలే ఉంటాను. నేను ఒక సాఅకు ప్రతికారముగా సన్ దర్‌తు చెల్లిస్తాను. ఇదొక అరబి సామెత. దీని అర్ధమేమనగా, కిలోకు బదులుగా కిలోన్నర ఇస్తాను, అదే విధముగా ఇటుకకు సమాధానంగా రాయిని ఇస్తాను అని అన్నట్లుగానే సన్‌దరతు కూడ. సన్‌దరతు అనగా మిక్‌యాలున్ వాసిఇ అనగా చాలా ఎక్కువ అని అర్ధం. సాఅ అనగా మూడు కిలోలు అని, సన్‌దరతు అనగా అంతకన్న చాలా ఎక్కువగా అని అర్ధం. మొత్తానికి కథకుడు మరల ఇలా తెల్పినాడు: ఈ పద్యం చదువుతూ హజ్రత్ అలీ రజి మర్‌అబ్ తలపై బలంగా దాడి చేసి, అతనిని హతమార్చినాడు. అలా హజ్రత్ అలీ రజి హస్తాల మీదుగా ఖైబర్ విజయం పొందినది. ఇది ముస్లింకు చెందిన కథనము. (సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 837, (సహి ముస్లిం, కితాబుల్ జిహాద్ వ స్సిర్, బాబ్ ఘజ్వా జీ ఖర్ద వఘైరహ్ఆ, హదీస్ సంఖ్య 4678, ఉర్దు అనువాదం, సహి ముస్లిం, సంపుటి 9, పుట 240, అనుబంధం, ప్రచురణ నూర్ ఫౌండేషన్ రబ్వా).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఖైబర్ యుద్ధంను గూర్చి తెల్పుచు ఒకచోట ఈ విధముగా ప్రస్తావించారు: "ఖైబర్ యుద్ధంలో హజ్రత్ అలీరజికు అవకాశం లభించినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ రోజున "ఈ రోజు నేను, అల్లాహ్‌ను అభిమానించే, అల్లాహ్ అభిమానించే మరియు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తికి నా ఖడ్గమును అనుగ్రహించెదను" అని ప్రకటన చేశారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెల్పినారు: ఆ సమయంలో నేను కూడ ఆ సమావేశంలో ఉన్నాను. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూడాలని, ఆ ఖడ్గాన్ని నాకే ఇవ్వాలని నేను నా తలను పైకి ఎత్తి కూర్చున్నాను. కాని హుజూర్ (స) నన్ను చూసి కూడ మౌనంగానే ఉ

న్నారు. ఆ తరువాత నేను మరల నా తలను పైకి ఎత్తి కూర్చున్నాను, కాని హుజూర్ (స) మరల నన్ను చూసి మౌనంగానే ఉండిపోయేవారు. అంతలోనే హజ్రత్ అలీ రజి అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో అలీ రజి కన్నులు ఉబ్బడం వలన బాధగా ఉన్నాయి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలీ! రజి ముందు రమ్ము అని పిలిచారు. హజ్రత్ అలీ రజి హుజూర్ (స) వద్దకు చేరుకోగా, హుజూర్ (స) వారి నోటి నుండి ఉమ్మితీసి అలీ రజి కన్నులకు వ్రాసారు. ఆపై అల్లాహ్ మీ కన్నులకు స్వస్థత కల్గించుగాక! అని దుఆ చేస్తూ, అల్లాహ్ తాలా నీకు అనుగ్రహించిన ఈ ఖడ్గమును తీసుకొ, అని ఖడ్గాన్ని అప్పగించారు." (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 19, పుట 614, ప్రసంగం సెప్టెంబర్ 2, 1938)

ఈ ఘటననే హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి మరొక చోట ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హుదేబియా నుండి తిరిగి వచ్చిన సుమారు 5 నెలల తరువాత ఒక నిర్ణయానికి రావడం జరిగింది. అదేమనగా, మదీనాకు కొన్ని మైళ్ళ దూరంలోనే యూదులకు చెందిన ఖైబర్ ప్రాంతం గలదు. అక్కడి నుండి సులువుగా మదీనాపై దాడి చేయవచ్చును. కావున ఆ ప్రాంతంలో ఉన్నటువంటి యూదులను అక్కడి నుండి వెళ్ళగొట్టాలి అని తీర్మాణించుకున్నారు. ఆ నిర్ణయం మేరకు హుజూర్ (స) 1600ల మంది అనుచరులతో ఆగష్టు 628 సం॥ ఖైబర్‌కు బయలు దేరారు. ఖైబర్ ప్రాంతానికి నలువైపుల కోటలు నిర్మించి ఉన్నాయి. చుట్టు ఉన్నటు వంటి పెద్ద పెద్ద మట్టి దిబ్బలపై కోటలు నిర్మించడం జరిగింది. చుట్టు కోటలతో పటిష్టముగా ఉన్నటు వంటి ఖైబర్ ప్రాంతాన్ని అంత తక్కువ మంది అనుచరులతో జయించడం సులువైన పనికాదు. చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి చిన్న చిన్న ప్రాంతాలను జయించుకుంటూ ముందుకు వెళ్ళేసరికి యూదులందరు నలుమూలల నుండి వచ్చి నగరంలో ఏకమైపోయారు. ఫలితముగా ఖైబర్ కోసం ముందు తయారు చేసుకున్న ప్రణాళికలన్ని ఎలాంటి ఫలితమును ఇవ్వకుండా పోయాయి. అలీ రజి హస్తాల మీదుగానే ఖైబర్ విజయం నిర్ణయించబడినట్లు అల్లాహ్ తాలా ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరుసటి ఉదయం వేళ ఇలా ప్రకటన చేశారు: ఈ రోజు నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్త, ముసల్మానులందరు అభిమానించే వ్యక్తికి ఇస్లాం యొక్క నల్లటి పతాకంను ఇచ్చెదను, అల్లాహ్ ఆ వ్యక్తి హస్తాలపైనే ఈ కోట విజయాన్ని నిర్ణయించాడు అని తెలిపారు. ఆ తరువాత మరుసటి రోజు ఉదయం హజ్రత్ అలీరజిను పిలిపించి, పతాకంను వారికి అప్పగించారు. అప్పుడు వారు అనుచరుల సైన్యాన్ని తీసుకొని కోటపై దాడి చేశారు. యూదులు కోట ద్వారములు మూసుకొని లోపల ఉన్నప్పటికి అల్లాహ్ తాలా ఆ రోజు హజ్రత్ అలీ రజి మరియు అనుచరులకు ఎంతటి శక్తి సామర్థ్యాలను అనుగ్రహించాడనగా వారు రజి ఆ రోజు సాయంత్రానికన్న ముందే ఖైబర్‌ను జయించారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 325-326).

మరల మరొక చోట హజ్రత్ అలీరజిను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విధముగా తెలిపారు: ఖైబర్ విజయం విషయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీరజిను పిలిపించారు. ఆపై ఇస్లామీయ సైన్యపు పతాకమును వారికి అప్పగించాలని నిర్ణయించు కున్నారు. కాని హజ్రత్ అలీ రజి కన్నులు ఉబ్బిపోవడం వలన బాధను కల్గించసాగాయి. ఇక్కడ కూడ కన్నులు వాపు వచ్చి చాలా బాధిస్తున్న విషయం ప్రస్తావనకు వచ్చింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజి పరిస్థితిని చూసి దగ్గరికి రమ్మని పిలిచారు. హజ్రత్ అలీ రజి దగ్గరికి రావడంతో తమ ఉమ్మును హజ్రత్ అలీ రజి కన్నులకు వ్రాసారు. కొద్ది సమయంలోనే హజ్రత్ అలీ రజి కన్నులు స్వస్థత పొందాయి. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 398-399).

మరొక చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో గల స్వస్థతను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రపంచంలో అనేక మందికి ఎలాంటి ప్రత్యేకమైన చికిత్స చేయకున్నను వారికి అసాధారణమైన స్వస్థత కలుగడాన్ని మనం చూస్తూనే ఉంటాము. లేదా సాధారణ చికిత్సలు ప్రయోజనాన్ని చేకూర్చని సమయంలో అద్భుతాల ద్వార స్వస్థత చేకూరుతుంది. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో కూడ ఒక అద్భుత ఘట్టం మనకు ఖైబర్ యుద్ధ సమయంలో కనిపిస్తుంది. ఖైబర్ యుద్ధం కొనసాగుచున్న సమయంలో ఒక రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో ఈ రోజు నేను ఎవరికైతే ఇస్లామీయ పతాకాన్ని అప్పగించెదనో వారి చేతులలోనే ఖైబర్ విజయం నిర్ధారించియున్నది అని తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: ఆ సమయంలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పతాకమును నాకు ఇవ్వాలని నేను నా తలను పైకి ఎత్తి కూర్చున్నాను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పని కోసం వారిని నియమించలేదు. అంతలోనే హజ్రత్ అలీ రజి అక్కడికి వచ్చారు. వారి కన్నులు చాలా బాధగా ఉన్నాయి. కావున హుజూర్ (స) తమ ఉమ్మును అలీ రజి కన్నులపై వ్రాసారు. వెంటనే వారి కన్నులు స్వస్థత పొందాయి. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీ చేతికి పతాకమును అప్పగిస్తూ ఖైబర్‌ను జయించు బాధ్యతను వారికి అప్పగించారు.

(హస్తి బారి తాలా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 327)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: యుద్ధంలో హజ్రత్ అలీ రజిద్వారా ఒక విశ్వసనీయ ఘటన చోటు చేసుకుంది. అదేమనగా, ఖైబర్ యుద్ధంలో యూదులు తమ గొప్ప సైన్యాధిపతితో యుద్ధం ప్రారంభించారు. చాలా సమయం వరకు వారి ఇరువురి మధ్య భీకర పోరాటం జరిగింది. ఎందుకనగా ఆ యూద సైన్యాధిపతి కూడ యుద్ధనైపుణ్యం గలవాడు కావున ఇరువురి మధ్య పోరాటం చాలా సమయం వరకు కొనసాగింది. చివరికి హజ్రత్ అలీ రజి అతనిని క్రింద పడేశారు. ఆపై అతని చాతిపై కూర్చున్నాడు. ఖడ్గముతో అతని తలను నరికి వేయాలని నిర్ణయించుకున్నాడు. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ యూదుడు హజ్రత్ అలీ రజి ముఖముపై ఉమ్మివేశాడు. అందుకు హజ్రత్ అలీ రజి వెంటనే అతని పై నుండి లేచి ప్రక్కకు నిలబడ్డారు. ఆ దృశ్యాన్ని చూసి ఆ యూదుడు అలీ రజి తనపై ఆధిక్యత సాధించిన తరువాత నన్ను హతమార్చకుండా ఎందుకు వదిలి వేశాడు అని ఆశ్చర్యపోయాడు. కావున అతడు హజ్రత్ అలీ రజితో నన్ను హతమార్చే అవకాశం నీకు వచ్చినప్పుడు నన్ను వదిలి వేయడానికి గల కారణం ఏమిటి? అని అడిగాడు. అందుకు హజ్రత్ అలీ రజి అతనితో నేను దేవుని ప్రీతి కొరకు నీతో పోరాడుచున్నాను. కాని నీవు నా ముఖముపై ఉమ్మివేసినప్పుడు నాకు కోపం వచ్చింది. కావున ఆ సమయంలో ఒకవేళ నేను నిన్ను సంహరించినచో ఆ సంహారణ నా ప్రతికారమే అనబడుతుంది కాని దేవుని ప్రీతి కొరకు కాదు కదా!, అందుకే నేను నా కోపానికి ప్రతికారం తీర్చుకోకుండా నిన్ను వదిలి వేశాను అని సమాధానం ఇచ్చారు. ఇది ఎంత గొప్ప అద్భుత ఘట్టం. ఒకవైపు యుద్ధ మైదానం, మరోవైపు భయంకరమైన శత్రువు. అతని చేష్టల వలన కల్గిన కోపానికి హతమార్చినచో అది దేవుని ప్రీతి కాజాలదు కేవలం తన ప్రతికారమే అవుతుందనే ఆలోచనతోనే హతమార్చకుండా వదిలి వేశారు. (సేరే రుహాని సంఖ్య 2, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 16, పుట 74)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అలీ రజి తౌబహ్ ఆధ్యాయపు ప్రారంభపు సూక్తులను హజ్ సందర్భములో పఠించేవారు. ఈ కథనము ఈ విధముగా గలదు: అబూ జాఫర్ ముహమ్మద్ బిన్ అలీ రజి ఈ విధముగా తెలిపారు: ఆ సంవత్సరం హజ్ యాత్రికులు హజ్‌కు వెళ్ళుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అమీర్‌గా హజ్రత్ అబూబకర్ రజిను నియమించారు. ఆ సమయంలో తౌబహ్ ఆధ్యాయం అవతరించినది. అప్పుడు కొందరు అనుచరులు ఓ రసూలుల్లాహ్! ఈ అధ్యాయాన్ని హజ్రత్ అబూబకర్ రజికు పంపించండి. వారు ఈ అధ్యాయమును ఖాన కాబా ముందు పఠించెదరు అని విన్నవించుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కుటుంబ సభ్యులు కాకుండా మరెవరకు కూడ ఈ బాధ్యతను పూర్తి స్థాయిలో నెరవేర్చలేరు అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను పిలిపించి, తౌబహ్ ఆధ్యాయము ప్రారంభ సూక్తులను మనా ప్రాంతంలో ఖుర్బాని ఇచ్చు సమయంలో ప్రజలందరు ప్రోగు అయినప్పుడు ఈ సూక్తులను చదివి వినిపించుము. ఆపై స్వర్గంలోకి అవిశ్వాసులు ప్రవేశించరు. ఈ సంవత్సరము తరువాత ఏ అవిశ్వాసుడికి హజ్ చేయుటకు అనుమతి లేదు, వస్త్రములు లేకుండా ఎవరు కూడ బైతుల్లాహ్ ప్రదక్షణలు చేయకూడదు, ఈ విషయంలో ఎవరికైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని వాగ్దానం చేసియున్నచో దానిని పూర్తిచేయుటకు అవకాశం కల్పించబడును" అని ప్రకటించమని ఆదేశించారు. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె అజ్బాపై కూర్చొని మక్కాకు బయలు దేరారు. మార్గ మధ్యలోనే హజ్రత్ అబూబకర్ రజిను కలుసుకున్నారు. హజ్రత్ అలీ రజి రాకను గమనించిన హజ్రత్ అబూబకర్ రజి వారితో మీరు అమీర్‌గా నియమించబడ్డారా? లేక మీరు నాకు లోబడి నడుచు కోవడానికి వచ్చారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అలీ రజి మీకు లోబడియే అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఇరువురు కలసి బృందంతో అక్కడి నుండి బయలు దేరారు. హజ్రత్ అబూబకర్ రజి ప్రజలు హజ్ చేయు విధానం మరియు సౌకర్యాలపై పర్యవేక్షణలు జరిపారు. ఆ సంవత్సరం అరబ్ ప్రజలు కూడ మూర్ఖత్వపు కాలంలో హజ్‌కు వచ్చినప్పుడు ఎక్కడైతే గుడారాలు వేసుకునేవారో అక్కడే మరల గుడారాలు వేసుకున్నారు. ఖుర్బాని రోజు రాగానే హజ్రత్ అలీ రజి లేచి నిలబడ్డారు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు ఆయా విషయాలను ప్రకటించారు. వారు రజి ఇలా తెలిపారు: ప్రజలారా! స్వర్గంలోకి అవిశ్వాసులు ప్రవేశించరు. ఈ సంవత్సరం తరువాత నుండి ఏ అవిశ్వాసునికి హజ్ యాత్ర చేయుటకు అనుమతి లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరికైన ఏమైన వాగ్దానం చేసినచో వారికి సమయం ఇవ్వబడుతుంది. నేటి నుండి పూర్తిగా నాలుగు నెలల సమయం మీకు ఇవ్వడం జరుగుతుంది. కావున ఈ సమయంలో మీరు మీ మీ సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోగలరు, ఆ తరువాత ఏ అవిశ్వాసుడికి, ఏ అన్యారాధకుడికి ఎలాంటి అవకాశం ఇవ్వబడదు. హాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన వాగ్దానం మేరకు మాత్రమే వాగ్దానం పొందిన వారికి అవకాశం లభించును. అనగా ఒప్పందం ప్రకారం ఎంతైతే గడువు మిగిలి యున్నదో అంతే గడువు వారికి ఇవ్వబడును కాని మరెలాంటి గడువు పెంపుకు అవకాశం గాని ఒప్పందాలు గాని జరుగవు. ఒప్పందం పూర్తి అయ్యేంత వరకు అవకాశం కల్పించబడును. ఆ తరువాత సంవత్సరం నుండి ఏ అన్యారాధుడు హజ్ యాత్ర చేయలేదు, ఏ వ్యక్తి కూడ నిర్ణయిత హజ్ వస్త్రములు లేకుండా హజ్ చేయలేదు. ఆ తరువాత వారు ఇరువురు

(హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ అబూబకర్ రజి) కలసి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు.

(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, హజ్ అబూబకర్ బిన్నాసి సనతు తిస్అ వ ఇఖ్లసాస్ అన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం అలీ బిన్ అబూ తాలిబ్... పుట 832, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001).

ఇప్పుడు ప్రస్తావించబడుచున్న కథనమును గతంలో కూడ ఒక అనుచరుడి ప్రస్తావనలో తెలియపర్చడం జరిగింది. కాని హజ్రత్ అలీ రజితో కూడ ఈ కథనము ముడిపడి యున్నందున ఇక్కడ కూడ మరల ప్రస్తావించుచున్నాను. ఈ ఘటన మక్కా విజయంనకు చెందినది. పైగా హిజ్రి 8వ సంవత్సరం, రమజాన్ మాసంలో అనగా 630 వ సంవత్సరంలో చోటు చేసుకున్నది. హజ్రత్ అలీ రజియే ఈ కథనాన్ని ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను, జుబైర్, మిఖ్దాద్‌ను పంపుతు ఇట్లన్నారు: మీరు రౌజహ్ ఖాఖ్‌కు వెళ్ళండి. కథనముల ప్రకారము ఈ సంఘటన మక్కా విజయము కంటే ముందే సంభవించినది. ఈ కథనములో ఒక మహిళను గూర్చి గలదు. మరల వారిట్లన్నారు. రౌజహ్ ఖాఖ్ ఒక ప్రాంతము. మీరు అక్కడికి చేరుకోండి. అక్కడ అతి వేగంగా ప్రయాణిస్తున్న ఒక మహిళ మీకు కనిపించును. ఆమె వద్ద ఒక ఉత్తరము వుంది. ఆమె వద్ద నుండి మీరు ఆ ఉత్తరమును తీసుకోండి. కావున మేము మా గుర్రాలను వేగంగా పరుగెత్తించుకుంటు అక్కడికి చేరుకున్నాము. మేము రౌజహ్ ఖాఖ్‌కు చేరుకొనగా అక్కడ ఒక మహిళ మాకు కనిపించింది. ఉత్తరమును తీసి ఇవ్వండని మేము ఆమెను అడిగాము. అందుకు ఆ మహిళ నా వద్ద ఎలాంటి ఉత్తరము లేదని సమాధానం ఇచ్చినది. అప్పుడు మేము ఒకవేళ నీవు మాకు ఆ ఉత్తరము ఇవ్వనిచో మేము నీ బట్టలు విప్పైన తనిఖీ చేస్తామని భయపెట్టాము. అప్పుడు ఆ మహిళ తన జడలో నుంచి ఉత్తరము తీసి మాకిచ్చినది. అనంతరం మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఆ ఉత్తరము తీసుకొని వచ్చాము. దానిని తెరిచి చూడగా అందులో " మక్కా అన్యారాధకుల పేరున హాతిబ్ బిన్ అబూ బల్తఅ వ్రాయునది" అని గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశించిన ఒక విషయము గురించి వారికి తెలుపుచుండెను. కావున హాతిబ్ బిన్ అబూ బల్తఅను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిలిపించి హాతిబ్ ఇదేమిటి? అని ప్రశ్నించారు. అందుకు హాతిబ్ " ఓ దైవ ప్రవక్త! (స) నా విషయంలో మీరు తొందర పడకండి! నేను ఖురైష్‌లకు చెందిన వాడను కాదు. కాని నేను వలస వచ్చి వారితో కలిసి పోయాను. మీ వెంట వున్నటువంటి ముహాజిర్లకు మక్కాలో బంధువులు వున్నారు. కావున వారి ద్వారా వారు తమ గృహములను, ధనమును, ఆస్తులను రక్షించుకుంటున్నారు. కావున నేను వారిపై ఏదైనా ఉపకారము చేసినచో ఫలితముగా వారు నాతో కూడ సానుభూతితో నడుచుకుంటారని నేను భావించాను. అందుకు కారణం వారితో నాకెలాంటి బంధుత్వము లేకుండెను. అవిశ్వాసము అవలంభించి నందుకో లేదా ధర్మమును వీడినందుకో నేను ఈ పని చేయలేదు. నేను సత్యంను నిరాకరించలేదు, నేను మార్గభ్రష్టున్ని కాదు, నేను ఇస్లాంను వీడ లేదు, నేను దాంబికున్ని కూడ కాదు. ఈ కారణముల వలన నేను ఈ పనికి పాల్పడలేదు. ఇస్లాం స్వీకరించిన తర్వాత అవిశ్వాసమును కోరజాలదు. " ( నేను మీకు నమ్మకం కలిగిస్తున్నాను) అని విన్న వించుకున్నారు. వారి విన్నపంను విని నువ్వు నిజమే చెప్పినావని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చారు. అనగా వారి విన్నపం సరైనదని తెలిపారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 840)(సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబుల్ జాసూస్, హదీస్ 3007, ఉర్దు అనువాదం సహి బుఖారి, హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు సంపుటి 5, ఉట 350-352, ప్రచురణ నజారత్ ఇషాఅత్ రబ్వా)

ఈ సంఘటనను తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి మరలలిలా తెలిపినారు: కేవలం ఒక్క బలహీన అనుచరుడు రజి మాత్రమే "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది వేల సైన్యమును తీసుకొని బయలు దేరారు. వారెక్కడికి వెళున్నారో నాకు ఖచ్చితముగా తెలియదు కాని, బహుశా వారు (స) మక్కా వైపు వెళున్నారని నేను భావిస్తున్నాను. మక్కాలో నాకు కొందరు బంధు, మిత్రులున్నారు. కఠిన పరిస్థితులలో మీరు వారికి సహకరిస్తారని, వారికి ఎలాంటి నష్టము కలుగనివ్వరని నేను ఆశిస్తున్నాను." అని ఒక లేఖ వ్రాసారు. ఈ ఉత్తరము ఇంకా మక్కాకు చేరకముందే వేకువజామున పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను పిలిపించి "మీరు ఫలానా ప్రాంతమునకు వెళ్ళి అక్కడ మక్కా వైపు ఒక ఒంటెపై వెళ్తున్న మహిళ వద్ద ఒక ఉత్తరము ఉన్నది. మీరు ఆ ఉత్తరము తీసుకొని వెంటనే నా దగ్గరకు చేరుకోండి" అని ఆదేశించారు. అలీ రజి వెళ్ళుచూ హుజూర్ (స) వారితో " చూడండి! ఆమె ఒక మహిళ, ఆమె పట్ల కఠినంగా వ్యవహరించకండి, కాని నీ దగ్గర ఒక ఉత్తరము వున్నదని బలంగా వాదించండి. మీరు ఆమెను ఎంత బతిమాలినా, నచ్చజెప్పినా విననప్పుడు మీరు కఠినంగా కూడ వ్యవహరించవచ్చును. ఆమెను హత్య చేయవలసి వచ్చినను వెనుకాడ కండి, కాని ఉత్తరమును మాత్రం పోనివ్వకూడదు" అని ఆదేశించారు. కావున హజ్రత్ అలీ రజి ఆ ప్రాంతానికి చేరుకొనగా, వారి అక్కడ ఒక మహిళ కనిపించినది. ఉత్తరము గూర్చి అడుగగా ఆ మహిళ ఏడ్వడం మొదలు పెట్టినది. పైగా నేను తిరుగు బాటురాలినా?, మోసకానికి పాల్పడుతున్నానా? అని ప్రమాణములు చేస్తూ, తనిఖీ చేసుకోండని సాకులు చూపినది. వారు ఆమేను చుట్టు ప్రక్కల చూశారు, జేబులు వెతికారు, వస్తువులను తనిఖీ చేశారు కాని ఉత్తరము లభించ లేదు. ఆ ఉత్తరము ఈ మహిళ దగ్గర లేదనిపిస్తుందని అనుచరులు చర్చించుకోసాగారు. కాని హజ్రత్ అలీ రజి మాత్రం మీరు మౌనంగా వుండండి అని వారికి నచ్చజెప్పి, ఆపై ఎంతో ఉద్రేకముతో " దేవుని ప్రమాణము! ప్రవక్త ఎన్నడు అబద్ధము ఆడడు. నీ వద్ద ఉత్తరము వున్నదని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు. అల్లాహ్ ప్రమాణము! నేను అసత్యము పలకడం లేదు అని ఆ మహిళకు తెలిపి, అనంతరం వారు రజి తమ ఖడ్గమును తీసి, మంచి మాటతో ఉత్తరము తీసి ఇవ్వు, లేనిచో బట్టలు విప్పవలసి వచ్చినను విప్పే తనిఖీ చేస్తాము. ఎందుకనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమే పలికారు. నువ్వే అబద్ధము మాట్లాడుతున్నావు " అని హెచ్చరించారు. బట్టలు విప్పేస్తామనే హెచ్చరిక వలన ఆమె భయపడి తక్షణమే తన జెడలను విప్పి, ఆ జెడల నుండి ఉత్తరము తీసి ఇచ్చేసింది. (సేరే రుహాని భాగం 7, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పుట 262-263).

మరో చోట ఈ సంఘటన వివరములను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు ప్రస్తావించారు. "మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఒక అనుచరుడు తమ బంధువులకు ముస్లిములు మక్కాపై దాడి చేస్తున్న విషయమును రహస్యముగా అందించదలచెను. తద్వారా మక్కా వారు అతనితో, అతని బంధువులతో మంచిగా వ్యవహరించెదరని అతడు భావించెను. కాని అల్లాహ్ తఆలా దైవవాణి ద్వారా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయమును తెలిపెను. అందుకు హుజూర్ (స) హజ్రత్ అలీ రజి, మరికొందరు అనుచరులను ఫలానా మహిళ వద్ద నుండి ఒక కాగితమును తీసుకొని రమ్మని చెప్పి పంపారు. వారక్కడికి చేరుకొని ఆ మహిళను ఆ కాగితము ఇవ్వమని అడిగారు. కాని ఆమె నిరాకరించినది. బహుశా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అపోహ పడి వుండవచ్చునని కొందరు అనుచరులు భావించారు, కాని అలా కాదని హజ్రత్ అలీ రజి వారికి నచ్చ జెప్పుతు, వారి (స) మాట ఎన్నడు తప్పు కాదు. ఆమె దగ్గర కాగితము లభించనంత వరకు నేను ఇక్కడికి నుండి వెళ్ళను " భీష్మించి కూర్చున్నారు. ఆమెను వారు కోపగించుకోవడం వలన ఆమె ఆ కాగితము తీసి ఇచ్చి వేసింది." (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 4, పుట 182-183, జుమా ప్రసంగం సెప్టెంబర్ 25, 1914).

మక్కా విజయము సందర్భమున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిదుల్ హరామ్‌లో ప్రవేశించగా, హజ్రత్ అలీ రజి హుజూర్ (స) వద్దకు వచ్చారు. ఆ సమయంలో అలీ రజి చేతిలో కాబా తాళం చెవి వుండెను. కావున అలీ రజి " ఓ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మాకు సిఖాయ అనగా హజ్ సందర్భమున హజ్ యాత్రికులకు మంచి నీరు త్రాగించుట, ఖానా కాబా ద్వారములు తెరుచుట, మూసి వేయుట వంటి విధులను మాకు అప్పగించండి అని" వేడుకున్నారు. అప్పుడు హుజూర్ (స) ఉస్మాన్ బిన్ తల్హ ఎక్కడున్నాడు? అని ప్రశ్నించారు. వారిని పిలిపించడం జరిగింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో " ఓ ఉస్మాన్! ఇది నీ తాళం చెవి. ఈ రోజు ఎంతో పుణ్య ప్రదమైన, విశ్వసనీయమైన రోజు" అని అన్నారు. ఆ తరువాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజితో " మిమ్ములను బాధ మరియు ఇబ్బందులకు గురి చేయ్యి ఏ వస్తువు నేను మీకివ్వను, కేవలం శుభము, అనుగ్రహము కలిగించునట్టి వాటినే నేను మీకు ఇచ్చెదను.అదే విధముగా మీరు స్వయంగా బాధ్యత తీసుకోదలచినచో అట్టి బాధ్యతను కూడ నేను మీకు ఇవ్వను. అడిగి తీసుకొనుటకు ప్రయత్నించినను ఇవ్వను " అని స్పష్టముగా తెలిపారు. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 744, దుఖూలు ర్రసూలు అల్ హరమ్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001)

అబూ తాలిబ్ కుమార్తె హజ్రత్ ఉమ్మె హానీ రజి ఇలా తెలిపారు: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోని ఎత్తైన ప్రాంతములో బస చేసారు. బనీ మఖ్జూమ్‌లో నా అత్తవారి బంధువులలోని ఇద్దరు నా వద్దకు పరుగెత్తుకొచ్చారు. హజ్రత్ ఉమ్మె హానీ రజి ఇట్లనిరి. నా సోదరుడు అలీ నా వద్దకు వచ్చి, అల్లాహ్ ప్రమాణము! నేను వారిద్దరిని హతమారుస్తాను అని అన్నాడు. . హజ్రత్ ఉమ్మె హానీ రజి ఇంకా ఇట్లనిరి. నేను వారిద్దరిని నా ఇంట్లో దాచి పెట్టాను. అనంతరం నేను స్వయంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాలోని ఎత్తైన ప్రాంతానికి చేరుకున్నాను. ఆ సమయంలో హుజూర్ (స) నీళ్ళ తొట్టిలో స్నానం చేస్తున్నారు. పిండి రుబ్బిన గుర్తులు రోలుకు అంటుకొని ఉన్నాయి. హుజూర్ (స) కుమార్తె హజ్రత్ ఫాతిమా రజి హుజూర్ (స) కొరకు ఒక వస్త్రముతో పరదా కట్టారు. స్నానం చేసిన తరువాత హుజూర్ (స) తమ వస్త్రములు మార్చుకున్నారు. అనంతరం బాగా పొద్దు పొడిచిన తర్వాత హుజూర్ (స) ఎనిమిది రకాతులు నమాజ్ చదివారు. తర్వాత నా వైపు దృష్టి సారిస్తు ఓ ఉమ్మె హానీ నీకు స్వాగతం. నువ్వు ఏ పని మీద వచ్చావు? అని అడిగారు. అందుకు నేను ఆ ఇద్దరు వ్యక్తుల గురించి, హజ్రత్ అలీ రజి గురించి మొత్తం వివరించి, హజ్రత్ అలీ రజి వారిద్దరని హతమార్చాలని చూస్తున్నారు, కాని నేను వారిద్దరిని నా ఇంట్లో దాచి పెట్టాను అని చెప్పాను. నువ్వు ఎవరికి ఆశ్రయమిచ్చావో వారికి మేము కూడ ఆశ్రయమిచ్చాము. నువ్వు ఎవరికి రక్షణ ఇచ్చావో వారికి మేము కూడ రక్షణ ఇచ్చాము. కావున అతడు వారిద్దరిని హతమార్చకూడదు. అనగా హజ్రత్ అలీ రజి వారిద్దరిని హత్య చేయలేరని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభయంను ఇచ్చారు.

(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హిష్షామ్, పుట 743-744, మన్ అమర రసూలుల్లాహ్ బిఖతల హుం. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001).

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హువైరిస్ బిన్ నుఖైయ్యద్‌ను హత్య చేయాలని ఆదేశించారు. ఎందుకనగా అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కాలో బాధ పెట్టేవాడు. వారి(స)ను దుఃఖమునకు గురి చేయుటకు హెచ్చుమీరిన మాటలు మాట్లాడుతు, కించపరిచేవాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న హజ్రత్ అబ్బాస్ రజి హజ్రత్ ఫాతిమా రజిను, హజ్రత్ ఉమ్మె కుల్సుమ్ రజిను మక్కా నుండి మదీనా పంపుటకు ఒంటెపై కూర్చోబెట్టినప్పుడు హువైరిస్ ఆ ఒంటెను పడేసాడు. మక్కా విజయము సందర్భమున పారిపోవుటకు బయలు దేరిన హువైరిస్ బిన్ నుఖైయ్యద్‌ను హజ్రత్ అలీ రజి హతమార్చారు. (సీరత్ హల్బియా, సంపుటి 3, పుట 131, బాబ్ జికర్ ముఘాజియా (స), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2002).

హునైన్ యుద్ధము హిజ్రి ఎనిమిదవ సం॥ షవ్వాల్ నెలలో సంభవించినది. హదీసులలో ఇట్లు గలదు. హునైన్ సందర్భమున ముహాజిర్ల పతాకము హజ్రత్ అలీ రజి వద్ద వుండెను. హునైన్ యుద్ధము భీకరంగా జరుగుతుండగా అవిశ్వాసుల తీవ్ర దాడుల వలన హుజూర్ సల్లం వెంట అతి కొద్ది మంది అనుచరులు మాత్రమే మిగిలి పోయారు ఆ కొద్ది అనుచరులలో హజ్రత్ అలీ రజి కూడ ఉన్నారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, పుట 840, (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 325, జికర్ అదద్ ముఘాజి రసూలుల్లాహ్ (స) వ సరాయ వ అస్మాహ్ వ తవారీఖహా వ జమలు మా కాన ఫి కుల్లి ఘజ్వతు వ సిరయతు మన్‌హా/ ఘజ్వతు రసూలుల్లాహ్ ఇలా హునైన్, ప్రచురణ దారుల్ అహాయ అత్తరాసుల్ బెహ్రూత్ లిబ్నాన్ 1996).

హునైన్ యుద్ధములో అన్యారాధకుల సైన్యముల ముందట ఎర్రటి ఒంటెపై ఒక వ్యక్తి వుండెను. అతని చేతిలో నల్లటి జెండా వుండెను. ఈ పతాకము ఒక పొడుగాటి బర్ఛీకి కట్టి వుండెను. బనూహవాజిన్ ప్రజలు ఆ వ్యక్తి వెనుక ఉన్నారు. ఎవరైనా అతని చేతికి చిక్కినచో అతడు వెంటనే బర్ఛీతో చంపేవాడు. ఒక వేళ అతడు అతని బర్ఛీ నుండి తప్పించుకున్నచో అతడి వెనుక వున్న ప్రజలకు తన బర్ఛీతో సైగ చేసేవాడు. అప్పుడు ఆ ప్రజలు అతనిపై విరుచుకు పడేవారు. వారందరు ఆ ఎర్రటి ఒంటెపైనున్న వ్యక్తి వెనుకనే వుండేవారు. హజ్రత్ అలీ రజి అతని వెనుక నుండి వచ్చి అతని ఒంటె నడుములపై దాడి చేసారు. ఫలితముగా ఒంటె క్రింద పడిపోయింది. అప్పుడు ఒక అన్సారి వ్యక్తి అకస్మాత్తుగా అతనిపై దూకి తీవ్రమైన దాడి చేసెను. తద్వారా అతని కాలు మోకాళ్ల వరకు తెగిపోయాయి. అదే అదునగా భావించి ముస్లిములు అన్యారాధకులపై భీకరముగా దాడి చేశారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 158, బాబ్ జికర్ మఘాజి (స) ప్రచురణ దారుల్ కుతుబల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2002).

బనూతై తెగపై జరిగిన సరయ్యహ్‌లో హజ్రత్ అలీ రజిను గురించి ఇట్లు ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 150 మంది సైనికులతో హజ్రత్ అలీ రజిను బనూతై తెగవారి ఫలస్ విగ్రహమును పడవేయుటకు పంపారు. (బనూతై వారి ప్రాంతము మదీనాకు ఉత్తర తూర్పులో ఉన్నది.) ఈ యుద్ధము కొరకు హుజూర్ (స) హజ్రత్ అలీ రజికు ఒక నల్లటి పెద్ద పతాకమును, మరొక నల్లటి చిన్న పతాకమును ఇచ్చారు. హజ్రత్ అలీ రజి ఉదయం పూట హాతిమ్ వంశీకులపై దాడి చేసి, వారి విగ్రహము ఫలస్‌ను ధ్వంస చేసిరి. హజ్రత్ అలీ రజి బనూతై నుండి పెద్ద మొత్తములో యుద్ధ సామాగ్రి, ఖైదీలను తీసుకొని మదీనాకు చేరుకున్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 2, పుట 331, సిరియా అలీ బిన్ అబూ తాలిబ్ ఇలల్ ఫలస్.... దారుల్ అహాయ అత్తారసుల్ అరబి, బెహ్రూత్ లిబ్నాన్ 1996).

తబూక్ యుద్ధము హిజ్రి తొమ్మిదవ సం॥ రజబ్ నెలలో జరిగినది. దీని గురించి ముస్అబ్ బిన్ సాద్ తమ తండ్రి మాధ్యమముతో ఇట్లు తెలిపారు.: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ అలీ రజిను తమకు బదులుగా మదీనాలో తాత్కాలిక అమీర్‌గా నియమించారు. అందుకు హజ్రత్ అలీ రజి “ మీరు నన్ను పిల్లలు, స్త్రీలలో విడిచి వెళ్తున్నారా? అని” హుజూర్ (స)ను అడుగగా, హుజూర్ (స) బదులుగా వారితో “హారూన్‌కు మూసాతో వున్న బంధమే మన మధ్య వున్నందున నువ్వు సంతోషంగా లేవా? కాని నా తర్వాత మరో ప్రవక్త లేదు.” అని తెలిపారు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, పుట 842,) (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతి తబూక వ హియ ఘజ్వతుల్ ఉస్‌రతి. హదీస్ 4416).

ఈ సంఘటనను వివరిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అలీరజిను తమ స్థానములో నియమించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి యుద్ధము కొరకు వెళ్ళారు. దాంబికులు మాత్రమే వెనుక వుండి పోయిరి. అందువలన హజ్రత్ అలీ రజి ఆందోళన చెంది మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై, నన్ను కూడ తీసుకెళ్ళండని వేడుకున్నారు. అందుకు హుజూర్ (స) వారికి నచ్చ జెప్పుతూ ఇట్లన్నారు:

اَلَا تَرْضٰی اَنْ تَکُوْنَ مِنِّیْ بِمَنْزِلَةِ هَارُوْنَ وَمُوْسٰی اِلَّا اَنَّهٗ لَیْسَ نَبِیًّا بَعْدِیْ

అనగా ఓ అలీ ! రజి నీకు నాకుతో హారూన్, మూసాకు మధ్య వున్న బంధమున్నందుకు నీకు సంతోషము కలగడం లేదా? అని అడుగుచూ, ఒక రోజు నువ్వు కూడ నా తర్వాత నా ఉత్తరాధికారివి అవుతావు. కాని నా తర్వాత ప్రవక్త అవతరించదు అని తెలిపారు.

(ఖిలాఫతే రాషిదా, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 15, పుట 579).

హజ్రత్ అలీరజిను యెమెన్ వైపు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన విషయము గురించి ఇట్లు ప్రస్తావన గలదు. హిజ్రి పదవ సంవత్సరం హజ్రత్ అలీరజిను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యెమెన్ వైపు పంపారు. అంతకు ముందు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యెమెన్ వారి వైపు పంపి, వారిని ఇస్లాం వైపు ఆహ్వానించాలని సూచించారు. కాని వారు నిరాకరించారు. కావున ఇప్పుడు హజ్రత్ అలీ రజిను పంపినారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరమును హజ్రత్ అలీ రజి యెమెన్ వాసులకు చదివి వినిపించారు. ఫలితముగా హమ్దాన్ వాసులందరు ఒకే రోజు ఇస్లాంను స్వీకరించారు. వారు ఇస్లాం స్వీకరించిన విషయమును హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ అలీ రజి తెలుపుతు లేఖ వ్రాసారు. హమ్దాన్ వాసులకు సుఖ శాంతులు కలగాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు ప్రార్థించారు. హమ్దాన్ అనే ప్రాంతము యెమెన్‌లో మదీనాకు తూర్పున వున్నది. మదీనా నుండి 1150 కిలో మీటర్ల దూరము వున్నది. అనంతరం యెమెన్ వాసులు కూడ ఇస్లాం స్వీకరించారు. హజ్రత్ అలీ రజి వారి గురించి కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఉత్తరము వ్రాసారు. బదులుగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కృతజ్ఞతతో సాష్టాంగము చేశారు.

(అల్ కామిల్ ఫి తారీఖ్ సంపుటి 2, పుట 168, జికర్ ఇర్‌సాల్ అలీ ఇలల్ యమన్ ఇస్లామ్ హమ్దాన్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2006) (ఘజ్వాత్‌వ సరాయ అల్లామా ముహమ్మద్ అజ్‌హర్ ఫరీద్ షా పుట 550, ప్రచురణ ఫరీద్ పబ్లికేషన్స్ సాహివాల్ 2018).

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యెమెన్ వైపు నన్ను న్యాయమూర్తిగా చేసి పంపినప్పుడు నేను “ ఓ దైవ ప్రవక్తా! మీరు నన్ను పంపుతున్నారు. నేనొక యువకుణ్ణి, తీర్పుల గురించి నాకెలాంటి అవగాహన లేదు” అని వేడుకున్నాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం “ నిశ్చయముగా నీ హృదయమునకు అల్లాహ్ తఆలా తప్పక మార్గదర్శన మిచ్చును. నీ నాలుకకు నిలకడనిచ్చును, జగడమారువారు ఇద్దరు నీ ముందు కూర్చున్నప్పుడు ఇద్దరి వాదనలు వినక ముందే నువ్వు తీర్పు వెలువడించ కూడదు. మొదటి వ్యక్తితో విన్నట్లే రెండవ వ్యక్తితో కూడ వినవలెను. ఇలా చేసినప్పుడు నువ్వు స్పష్టమైన తీర్మానము వెలువడించగలవు” అని హితోపదేశం చేశారు. హజ్రత్ అలీ రజి మరల ఇట్లనిరి. అనంతరం తీర్పు వెలువడించుటలో నాకెన్నడు అనుమానము కలుగ లేదు. (సునన్ అబూ దావూద్, కితాబుల్ అఖ్జియతు, బాబ్ కైఫల్ ఖజా, హదీస్ 3582).

హుదైబియహ్ ఒప్పందములో పాల్గొన్న వారిలో ఒకరైన హజ్రత్ అమర్ బిన్ షాస్ ఇట్లు తెలిపారు: యెమెన్ వైపు ప్రయాణించినప్పుడు నేను కూడ హజ్రత్ అలీ రజి వెంట ప్రయాణించాను. ప్రయాణములో వారు నా పట్ల కఠినముగా వ్యవహరించారు. తుదకు వారి గురించి నేను మనసులో కొంత కోపము పెంచుకున్నాను. కావున యెమెన్ నుండి తిరిగి వచ్చిన తర్వాత నేను మస్జిద్‌లో వారికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసితిని. కావున ఈ విషయము చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసిపోయినది. ఒక రోజు నేను మస్జిద్‌లోకి ప్రవేశించాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి కూర్చొని వుండిరి. వారు నన్ను చూచినప్పుడు వారు నన్ను చాలా శ్రద్ధతో చూచిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను కోపంగా చూశారు. తుదకు నేను కూర్చున్నప్పుడు ఓ ఉమర్! అల్లాహ్ ప్రమాణముగా! నువ్వు నన్ను చాలా బాధకు గురి చేశావని అనిరి. మిమ్ములను బాధ పెట్టుట నుండి నేను శరణము కోరుకుంటున్నానని నేను వేడుకొంటిని. ఎందుకు కాదు. అలీ రజిను బాధ పెట్టినవాడు నన్ను బాధ పెట్టెను. ఇది ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లోని కథనము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 478, 479, హదీస్ అమర్ బిన్ షాస్ హదీస్ 16056, ఆలిముల్ కుతుబ్ బెహ్రూత్ 1998).

హజ్రత్ అబూసయీద్ ఖుద్రి రజి ఇట్లు తెలిపారు: ఇప్పుడు నేను చదివిన కథనమును వారే తెలిపారు. ఇప్పుడు తెలుపుతున్న కథనము హజ్రత్ అబూసయీద్ ఖుద్రి రజి ఉల్లేఖించారు. ఒక సందర్భమున హజ్రత్ అలీ రజి గురించి ప్రజలు

ఫిర్యాదు చేసిరి. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించుటకు మాలో నిలబడిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నట్లు నేను విన్నాను. ఓ ప్రజలారా! మీరు అలీ రజి గురించి ఫిర్యాదు చేయకండి. అల్లాహ్ ప్రమాణముగా! అల్లాహ్ ఉనికి పట్ల అతడు చాలా భయపడుతాడు. లేదా ఇట్లనిరి. అతని గురించి ఫిర్యాదు చేయు విషయము వలన దైవ మార్గములో అతడు చాలా భయపడుతాడు. (సీరతుల్ హల్బియా లి ఇబ్నే హష్షామ్, పుట 867-868, మవాఫాతు అలీ ఫి ఖఫూల మిన్ యమన్ రసూలుల్లాహ్ ఫిల్ హజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగును. ఇన్ షాఅల్లాహ్.

నేడు కూడ నేను దుఆ గురించి సూచించదలచితిని. గత జుమాలో దీవుల గురించి ప్రస్తావించలేదు. అక్కడ కూడ అహ్మదీయుల పరిస్థితులు చాలా కఠినంగా వున్నవి. కొందరిని బంధించారు కూడ. వారి కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా వారి పరిస్థితులను కూడ చక్కదిద్దు గాక! ఖైదీలు త్వరగా విడుదల అగుటకు ఏర్పాట్లు అగుగాక! అక్కడ కూడ పరిస్థితులు కఠినంగా వున్నాయి. ప్రభుత్వమునకు కూడ తెలివి ప్రసాదించుగాక! తద్వారా వారు న్యాయముగా వ్యవహరించి అహ్మదీయుల హక్కులు చెల్లింతురు గాక! ఇదే విధంగా పాకిస్తాన్ స్థితిగతులు సైతం చాలా దారుణంగా వున్నాయి. కొందరు అధికారులు వ్యక్తిగతంగా ఇలా వున్నారని నేను చెప్పి వుంటిని. అల్లాహ్ తఆలా ఈ మౌల్వీలకు, అధికారులకు తెలివిని ప్రసాదించకూడదని కోరుకున్నచో లేదా వారికి తెలివి వచ్చే అవకాశము లేకున్నచో లేదా వారు ఇలాగే చేయాలని వారి కొరకు నిర్ణయించివున్నచో అల్లాహ్ తఆలా త్వరగా వారిని శిక్షించాలని దుఆలు చేయండి. వారిని తొందరగా పట్టుకొనుటకు అల్లాహ్ తఆలా తగు ఏర్పాట్లు చేయుగాక! అహ్మదీయులకు పలు సౌకర్యములను కలిగించుగాక!

నమాజ్ తర్వాత నేను అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇది రషీద్ అహ్మద్ తండ్రి ముహమ్మద్ అబ్దుల్లాహ్ రబ్వా గారిది. వీరు అరబి డెస్క్ మురబ్బి అయిన మన తాహిర్ నదీమ్ గారి తండ్రి. 28 అక్టోబర్ తేదీన 76 సం॥ల వయసులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

వీరి కుటుంబములో వీరి దాద హజ్రత్ అబ్దుల్ ఘఫూర్ గారి ద్వారా అహ్మదియ్యత్ వీరి వంశములో చేరినది. వారు తమ చిన్నమ్మ వరసు సోదరులైన హజ్రత్ మౌల్వీ అల్లాహ్ దత్తా గారు రజియల్లాహు అన్‌హుతో కలిసి 1891-92 సం॥లో ఖాదియాన్ వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చేతుల మీద బైఅత్ చేసిరి. హజ్రత్ మౌల్వీ అల్లాహ్ దత్తా గారు రజియల్లాహు అన్‌హు విద్యావంతులైన వ్యక్తులు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రకటన చేయకముందు నుండే వారికి పరిచయం వుండెను. వారు స్వప్నములో ఇట్లు చూసిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం చేతిలో పట్టుకొని వున్నారు. అప్పుడు హజ్రత్ మౌల్వీ అల్లాహ్ దత్తా గారు తమ చిన్నమ్మ వరుస సోదరుడైన మౌల్వీ అబ్దుల్ ఘఫూర్ గారి దాదను తమ వెంట తీసుకొని ఖాదియాన్ వెళ్ళిరి. ఇద్దరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. తర్వాత మౌల్వీ అల్లాహ్ దత్తా గారి ప్రచారముతో అలీపూర్, హసన్‌పూర్, ముల్తాన్‌లోని చాలా మంది అహ్మదియ్యత్‌లో ప్రవేశించిరి. సుదీర్ఘ కాలము వరకు మృతులు తమ జమాఅత్ జిల్లా బహావల్‌పూర్‌లో ఆర్థిక కార్యదర్శిగా సేవలందించు అనుగ్రహము పొందారు. మృతులు చాలా సత్యవంతులు, మంచి స్వభావికులు, ఆతిథ్యమిచ్చువారు, సేవా దృక్పథము కలిగి వుండిరి. బంధువులు, తమ వీధిలోని ఇరుగు పొరుగు వారితో, పేదలతో సత్సంబంధములు కలిగి వుండిరి. పేదలకు తెలియకుండానే సలవలందించేవారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్య సిద్దీఖహ్ బేగం గారున్నారు. వీరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అనుచరులైన ఖాదర్ బఖ్ష్ గారి మనుమరాలు. అల్లాహ్ తఆలా కృపానుసారము మృతులు వసియ్యత్ చేసి వుండిరి. ఇంకా వీరి జ్ఞాపకార్థం వీరి పిల్లలున్నారు. భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారు. నేను చెప్పినట్లు ఒక కుమారుడు జీవిత సమర్పితులు. మన దగ్గర ఇక్కడ మురబ్బీగా వున్నారు. అరబి డెస్క్‌లో సేవలందిస్తున్నారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణామయతో వ్యవహరిస్తు వారి స్థాయి అంతస్తులను పెంచుగాక!. (ఆమీన్)

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

(1వ పేజి తరువాత చదువుము)

ఈ క్రమంలోనే ఏ విధముగానైతే ఖురైష్‌లు మక్కాలో కూర్చునేవారో అదే విధముగా వారు రజి కూడ మస్జిద్‌లోనే కూర్చొనేవారు. అపై ఏ విధముగా అవకాశము లభించిన ధార్మిక సేవయే చేయుదును గాని ఎట్టి పరిస్థితులలో కూడ ప్రాపంచిక పనులు చేయనని నిశ్చయించుకున్నారు. వీరి సోదరుడు ఒకరు కూడ ఇస్లాంను స్వీకరించారు. ఆ తరుణంలో హజ్రత్ అబూహురైరహ్ రజి ప్రాపంచిక కార్యకలాపాలన్ని వదిలి వేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూర్చొని ఉండేవారు కావున క్రొత్తగా ఇస్లాంను స్వీకరించిన వారి సోదరుడు విశ్వాస ఉత్సాహం వలన కొన్ని రోజుల వరకు అబూహురైరహ్ రజికు భోజనం పంపించాడు. అరబ్‌లు చాలా సాధారణముగా జీవనం కొనసాగించేవారు. వారు ఖర్జూరములు తిని మంచి నీళ్ళు త్రాగేవారు. వాటినే భోజనంగా భావించేవారు. అప్పుడప్పుడు ఎండిన మాంసం లభించినచో దానినితిని మంచి నీళ్ళు త్రాగేవారు. మొత్తానికి వారు చాలా సాధారణమైన జీవితాన్ని జీవించేవారు. వారికి ఈ పాటి భోజన సామాగ్రిని పంపించడం అంత కష్టమైన విషయమేమి కాదు. కాని విశ్వాస ఉత్సాహం వలన కొన్ని రోజుల వరకు భోజన సామాగ్రిని పంపించిన హజ్రత్ అబూహురైరహ్ రజి సోదరుడు చివరికి అలసిపోయాడు. (హజ్రత్ అబూహురైరహ్ రజి క్రైస్తవ కుటుంబానికి చెందినవారు, వారి తల్లి అప్పటి వరకు క్రైస్తవురాలిగానే ఉన్నది.) అలా అతడు భారంగా భావించిన తరువాత ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని " ఓ రసూలుల్లాహ్! మీరు అబూ హురైరహ్ రజితో కొద్దో గొప్పో సంపాదించుకోండని చెప్పండి, రాత్రింభవళ్ళు అతడు మస్జిద్‌లోనే కూర్చొని ఉంటున్నాడు, ఏ పని చేయడం లేదు. " అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " అతని వలనే అల్లాహ్ తాలా నీ సంపదను వృద్ధి చేస్తున్నాడనే విషయం నీకు ఏం తెలుసు." అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ కథనాన్నే క్రీ॥శే ॥ మా తాతా గారికి వినిపించారు. ఆ తరువాత క్రీ॥ శే॥ మా తాత గారు మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారిని ప్రాపంచిక పరమైన విద్యభ్యాసం చదువించాలనే ఆలోచనలను వీడి ధార్మిక విద్యాభ్యాసంను అభ్యసించుటకు అంకితం చేశారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 10, పుట 116-117, ప్రచురణ ఖాదియాన్ 2010).

"చేవులుంటే శ్రద్ధగా వినండి. మిమ్మల్ని అల్లాహ్ ఏమి కోరుతున్నాడు ? ఇదే. మీరు అతన్నే నమ్మండి. ఈ భూమిలో గాని, ఆకాశంలో గాని అతనితో సమానులు ఎవ్వరూ లేరని నమ్మండి. నేడున్న దేవుడు ఎప్పుడూ ఉన్నవాడే. నేడు మాటాలాడుతున్న దేవుడే గతంలో కూడా మాటాలాడుతూ ఉన్నవాడే. అతడు నేడు వింటున్నట్లే, గతంలో కూడా వింటున్నట్టివాడే ! ఈ కాలంలో అతడు వింటాడే తప్ప మాటాలాడడని నమ్మడం కేవలం అపోహ. నిజానికి అతడు వింటాడు, మాటాలాడుతాడు. అతని లక్షణాలన్నీ శాశ్వతములు. నిరంతరములు. అతని లక్షణాలు ఎన్నడూ ఆగిపోలేదు. ఎన్నడూ ఆగిపోవు. అతని అదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి భాగస్వామి ఎవ్వడూ లేడు. అతనికి కొడుకు లేడు. భార్య లేదు. అతనిదే విశిష్టమైన అస్తిత్వం. అతనికి సమానుడు ఎవ్వడూ లేడు. అతనికి ఉన్న లక్షణాలు మరెవ్వరికి లేవు. అతని శక్తులు ఎప్పుడూ తరగవు. అతడు సమీపంగానే ఉంటాడు. అయినా దూరంగా, అతీతంగా ఉంటునే దగ్గరగా ఉంటాడు... అతడు ఉన్నతుల కంటే ఉన్నతుడు. అయినా అతని కంటే క్రింది స్థితిలో, సుదూర స్థితిలో ఎవడూ లేడని చెప్పడానికి వీలులేదు. అతడు ఆకాశంలో ఉన్నాడు కాని భూమిలో లేడని చెప్పడానికి వీలులేదు. సంపూర్ణ లక్షణాలన్ని అతనిలో ఉన్నవి. ప్రశంసాపాత్రములైన సుగుణాలన్నీ అతనిలో మూర్తీభవించి ఉన్నవి. అన్ని శ్రేష్ఠత్వములకు అతడు స్రోతస్సు అతడు సర్వశక్తిమంతుడు. మంచిదైన ప్రతి అంశం అతని నుంచి పుట్టుకొస్తుంది. అన్నీ ఆయనలో లీనమై పోతాయి. అన్నీ అతనివే. అతనిలో అన్ని మహత్వాలూ ఇమిడి ఉన్నవి. అతడు నిష్కలంకుడు. ఏ దౌర్బల్యమూ లేనివాడు. భూమ్యాకాశాల్లో నివసిస్తున్న వారందరి పూజలందుకునే సంపూర్ణాధికారం అతనికే ఉన్నది. (రుహానీ ఖజాయిన్, సంపుటి 20 : అల్ వసీయత్ పుట : 10-11) ✡✡✡

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(గత సంచిక తరువాత చదువుము)

నాల్గవ ఉదాహారణ: అమెరికాకు చెందిన డాక్టర్ జాన్ అలెగ్జాండర్ డూయి భయంకర అంతము. ఇతడు స్కాట్‌లాండ్‌లో నివసించేవాడు. తన తల్లిదండ్రులతో ఇతడు ఆస్ట్రేలియా వచ్చాడు. 1872లో ఇతడు గొప్ప వక్తగా, ఫాదరిగా ప్రజలకు పరిచయమైనాడు. ఏసు మసీహ్ కఫ్ఫారాను విశ్వసిస్తే అనారోగ్యులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే శక్తి కల్గుతుందని మరియు ఈ కాలంలో ఈ శక్తి నాకు ప్రసాదించబడిందని బహిరంగముగా ప్రకటించాడు. 1888లో అమెరికా నూతన ప్రపంచములో తన ఆలోచనలు వ్యాపింపజేయుటకు "సాన్ ఫ్రాన్సిస్కో" చేరుకున్నాడు. సాన్ ఫ్రాన్సిస్కో పరిసర ప్రాంతాలలో మరియు పశ్చిమ రాష్ట్రాలలో విజయవంతమైన సమావేశాలు నిర్వహించిన తరువాత 1893లో షికాగో పట్టణంలోతన కార్యకలాపాలు ఆరంభించాడు. ఒక ఇల్లును అద్దెకు తీసుకొని దాని పేరు జాయిన్ రూమ్ అని పెట్టాడు. మరో భవనంలో జాయిన్ ప్రిటింగ్ మరిము పబ్లిషింగ్ హౌస్‌ను ప్రారంభించాడు. అదే విధముగా న్యూస్ ఆఫ్ హౌస్‌తో ఒక పత్రికను ప్రారంభించాడు. అతి కొద్ది కాలంలో అతనికి అమెరికా మొత్తంలో ప్రఖ్యాతి లభించింది. అతనిని విశ్వసించువారి సంఖ్య వేగంగా పెరుగసాగింది. డూయి తన విజయాన్ని చూసి ఫిబ్రవరి 22, 1896లో ఒక క్రొత్త ఏర్పాటు చేసినాడు. దానికి క్రిస్‌చన్ కేతోలిక్ చర్చ్ అని నామకరణం చేసినాడు. 1899-1900 మధ్యలో ప్రవక్తృత్వ ప్రకటన చేసి క్రిస్‌చన్ కేతోలిక్ అబాస్టిక్ చర్చ్ అనే ఒక తెగను ఏర్పాటు చేసినాడు.

అతడు తన అభివృద్ధిని పరుగెత్తించుటకు సైహూన్ అనే ఒక ప్రత్యేక పట్టణాని ఏర్పాటు చేసి ఈ పట్టణంలో మసీహ్ అవతరిస్తాడని బహిర్గత పర్చాడు. అప్పటి నుండి అతని భక్తుల సంఖ్య విపరీతముగా పెరుగసాగింది. మరియు ఆర్థిక రాబడి కూడ చాలా వేగంగా పెరుగసాగింది. సంవత్సర ఆరంభదశలోనే అతనికి 30 లక్షల వరకు తన భక్తుల నుండి నూతన సంవత్సర కానుకగా ముట్టింది. అతడు రాకుమారుల వలే జీవితాన్ని అనుభవించసాగెను. ఈ అభివృద్ధిని చూసి అతడు తన పత్రిక " న్యూస్ ఆఫ్ హైలింగ్" తో ఈ పురోగతి ఇలానే కొనసాగుతే ఇరవై సంవత్సరాలలో ప్రపంచాన్ని జయించగలమని వ్రాసినాడు. డూయి మొదటి నుండి ఇస్లాం మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ద్వేశించేవాడు. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అసత్యవాది అని (నవూజుబిల్లాహ్) నమ్మేవాడు. మరియు తన నీచ స్వభావము వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవాడు. అతని నీచ స్వభావాన్ని అంచనా వేయుటకు అతడు తన పత్రిక న్యూస్ ఆఫ్ హేలింగ్ 25 ఆగష్టు 1900వ సం॥లో ప్రచురించిన ఈ భవిష్యవాణి అమెరికా మరియు యూరప్ క్రైస్తవ జాతులకు నేను తెల్పునదేమనగా, ఇస్లాం ధర్మము నిర్జీవమైనది కాదు, ఇస్లాం శక్తి వంతమైనది. ఇస్లాం ఎప్పుడో నాశనం కావలసింది. కాని ఈ బలహీన లాటిన్ క్రైస్తవ మతం యూనాని క్రైస్తవ మతం ద్వారా ఇస్లాం నాశనం కాదు.

డూయి ఇంత అహంకరముగా వ్యవహరిస్తున్న సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సెప్టెంబర్ 1902లో ఒక సమగ్ర ప్రకటన వ్రాసి అందులో మూడు దేవుళ్ళ ఆరాధనను విమర్శిస్తూ తన మసీహియ్యత్ దావా ప్రస్తావన చేస్తూ ఇలా ఉపదేశించారు.

వర్తమాన కాలంలో అమెరికాలో ఏసు మసీహ్ ప్రవక్త డూయి అవతరించాడు. ఏసు మసీహ్ దైవ రూపంలో అతన్ని ప్రవక్తగా చేసి పంపినాడని అతడుదావా చేస్తున్నాడు. మసీహ్ తప్ప మరెవరు దేవుడు లేడని జనం నమ్మాలని అతడు ఇలా చేస్తున్నాడు. మరియం కొడుకును, దేవుడిని, నన్ను అతని ప్రవక్త అని నమ్మిన వారు తప్ప మిగిలిన ముస్లింలందరు మరణిస్తారని నా దేవుడు ఏసు మసీహ్ నాకు చెప్పుతున్నాడని అతడు తన పత్రికలో పదే పదే వ్రాస్తున్నాడు.

ఈ విషయాన్ని పరిష్కరించుటకు హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం డూయికి ఈ సలహా ఇచ్చారు. కోట్ల ముస్లింలను హతమార్చే బదులు ఈ సమస్య పరిష్కారానికి ఒక ఉత్తమ మార్గాన్ని ఎంచుకోవాలి. దానితో డూయి దేవుడు సత్యవంతుడా లేకా నా దేవుడు సత్యవంతుడా తేలిపోవాలి. డూయి పదే పదే ముస్లింలకు మరణ వార్త వినిపించకుండా నన్ను దృష్టిలో పెట్టుకొని మన ఇద్దరిలో ఎవరు అసత్యవాదో వారు మొదలు మరణించాలని దుఆ కోరుకోవాలి. డూయి ఏసు మసీహ్‌ని దేవుడని విశ్వసిస్తాడు. నేను అతన్ని ఒక విధేయత గల దాసుడని, ప్రవక్త అని విశ్వసిస్తాను, దాని ద్వారా మన ఇరువురిలో సత్యవంతులెవరో తేలిపోవాలి. ఈ దుఆ దాదాపు వేయ్యి మంది సాక్ష్యాలతో పత్రికలో ప్రచురించబడి నా వద్దకు చేరిన పిదప నేను కూడ వేయ్యి మంది సాక్ష్యులతో కూడిన దుఆను ప్రచురిస్తాను.

ఈ విధమైన పోటి వలన క్రైస్తవ మిత్రులకు సత్యాన్ని గుర్తించుట సులభతర మగును. ఈ విధమైన పోటికి డూయినే ముందుకు వచ్చాడు. నేను కాదు. అతని ఉత్సాహాన్ని చూసి అల్లాహ్ తాలా నాలో కూడ ఉత్సాహాన్ని నింపినాడు. ఈ దేశంలో నేను సాధారణ మానవున్ని కాదు. డూయి ఎదురు చూస్తున్న మసీహ్ మౌవూద్‌ను వ్యత్యాసమేమనగా మసీహ్ 25 సంవత్సరాలలోపు అవతరిస్తాడని డూయి ప్రకటిస్తున్నాడు. కాని నేను ఆ మసీహ్ అవతరించాడని అది నేనే అని శుభవార్తనిస్తున్నాను. భూమ్యాకాశములు నా కోసం వందల కొద్ది చిహ్నాములు బహిర్గతపర్చాయి. ఎంతో వేగంగా అభివృద్ధి చెందు ఒక లక్ష సభ్యులు గల సంఘం నా తో గలదు.

తమరు(అ) డూయిని ఉద్దేశిస్తూ ఇలా సవాలు విసిరినారు.డూయి తన ప్రవక్తృత్వ వాగ్దానములో మరియు మూడు దేవుళ్ళ విశ్వాసంలో అసత్యవాది. అతడు నాతో పోటికి దిగినచో నా జీవితంలోనే ఎంతో నిరాశకు, దు:ఖానికి గురై మరణించును. నాతో పోటికి దిగకపోయినా అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోలేడు.

డూయి ఈ చాలెంజ్‌కు ఏం సమాధానం ఇస్తాడోనని అమెరికా వాసులందరు ఎదురు చూడసాగెను. కొంత కాలం గడిచింది పత్రికల్లో చర్చలేదు. హుజూర్ (అ) ఉత్తరాలకు సమాధానం లేదు. చివరకు హుజూర్ (అ) తన ముబాహిల వ్యాసాన్ని మరి కొన్ని విషయాలను జోడిస్తూ అమెరికా యూరప్ వార్త పత్రికలల్లో మరల ప్రచురించారు. ఇందులో ప్రత్యేకముగా ఈ విషయాన్ని ప్రచురించారు. నేటి తేది 23 ఆగష్టు 1903 నుండి పూర్తిగా ఏడు మాసాల వ్యవధిని ఇస్తాను. ఈ మధ్య కాలంలో అతడు నాతో పోటికి దిగితే పోటి పరిణామం ఎలా ఉండునో ప్రపంచము త్వరగా చూడును. నా వయస్సు 70 సం॥, అతని మాటల ప్రకారం అతడు 50 సం॥ వయస్సు గలవాడు. కాని నేను నా పెద్ద వయస్సును లెక్క చేయలేదు. ఎందుకనగా ఈ పోటికి వయస్సు హద్దులతో నిమిత్తం లేదు. భూమ్యాకాశాల దేవుడు, అధికారి దీనిని నిర్ణయించును.

తమరి (అ) ఈ ప్రకటన గూర్చి అమెరికా, యూరప్ వార్తా పత్రికలలో విస్తృత చర్చ జరిగింది. ఉదా॥ " గలస్కో హెరాల్డ్ ॥ 27 అక్టోబర్ 1903లో ఇలా ప్రచురించింది. మిర్జా గులాం అహ్మద్ తేది 23 ఆగష్టు 1903న భవిష్యవాణి ప్రచురిస్తూ రాబోవు 7 మాసాల వరకు పోటి పిలుపుకు సమాధానం కొరకు ఎదురు చూస్తానని ప్రకటించారు. ఈ సమయంలో డా॥ డూయి ఆ పోటిని పూర్తి నిబంధనల ప్రకారం స్వీకరిస్తే పోటి పరిణామం ఎలా ఉండునో ప్రపంచం చూడును. ఒకవేళ డా॥ డూయి ఈ పోటిని తిరస్కరించినట్లైయితే అమెరికా ప్రవక్త ప్రకటన అసత్యమగును. అతడు అసత్యవాది యగును. "

ఈ ప్రకటణ తరువాత డూయి పోటి మైదానంలో అడుగుపెట్టి సెప్టెంబర్ 226, 1903లో తన పత్రికలో ఇలా ప్రచురించాడు. మీరు ఫలాన ఫలాన మాటలకు సమాధానం ఎందుకు ఇవ్వరని నన్ను కొందరు ప్రశ్నిస్తుంటారు. క్రిమి కీటకాలకు నేను సమాధానమిత్తునని మీరు ఆలోచిస్తున్నారా?. నేను నా పాదాన్ని అతనిపై వేసి ఒక్క క్షణంలో నాశనం చేయగలను. అతడు నా నుండి దూరం వెళ్ళి ఇంకా కొద్ది రోజులు జీవించాలని నేను అతనికి అవకాశం కల్పించాను. అతడు 12 సెప్టెంబర్ 1903న ఇలా వ్రాసినాడు.

" దేవుని భూమిపై నేను దైవ ప్రవక్తను కాకుంటే మరెవ్వరు లేరు."

ఆ తరువాత 27 డిసెంబర్ 1903న హుజూర్ (అ)ను నీచముగా దూషిస్తూ పత్రికలో ఇలా వ్రాసినాడు. ముహమ్మది మసీహ్ మూర్ఖుడని సంబోధిస్తూ భారత దేశంలో ఒక మూర్ఖుడు ముహ్మది మసీహ్‌నని ప్రకటిస్తూ, హజ్రత్ ఈసా కశ్మీర్‌లో ఖననం చేయబడినారని వారి సమాధిని అక్కడ చూడవచ్చునని పదే పదే నాకు ఉత్తరములు వ్రాస్తున్నాడు. అతడు ఆ సమాధిని స్వయముగా చూసినట్లుగా అంగీకరించాడు. హజ్రత్ మసీహ్ భారతదేశంలో మరణించాడని తెలివి తక్కువ మాటలు మాట్లాడుతున్నాడు. వాస్తవమేమనగా మసీహ్ "బైత్ అత్‌మా" ప్రదేశంలో ఆకాశంపైకి ఎత్తబడినారు. అతడు తన ఆధ్యాత్మిక శరీరముతో అక్కడ ఉన్నాడని ప్రకటించాడు.

జనవరి 23 1904న ముస్లింల వినాశనం గూర్చి భవిష్యవాణి చేస్తూ ఇలా వ్రాసినాడు. కొన్ని వేల కోట్ల ముస్లింలు ఇప్పుడు అసత్య ప్రవక్త ఆధినంలో ఉన్నారు. వారు దేవుని పిలుపును అనుసరించాలి. లేకపోతే వారందరు నాశనమగుతారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి అనుసారంగా మొట్ట

| **ఇమామ్ వాఖ్యములు** | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

(12వ పేజి తరువాత చదువుము).



మొదలు అల్లాహ్ శిక్ష అతని స్వంత ఉత్తరాల ఆధారంగా అవమానానికి గురైనాడు. అతని జననము అక్రమ సంబంధము వలన జరిగిందని న్యూయార్క్ వర్ల్డ్ పత్రికా బహిర్గతపర్చింది. అతడు స్వయముగా తన తండ్రికి (మేరేడూయి) కి అక్రమ సంతానమని తెలియపరుస్తూ వ్రాసిన ఉత్తరాలను బహిర్గత పర్చి ఆ పత్రిక ప్రచురించింది. ఈ విషయం పట్ల దేశంలో విస్తృత చర్చ జరుగుచున్న సమయంలో అక్టోబర్ 1, 1904న డూయి ప్రకటన జారి చేసినాడు. నేను డూయి కుమారుడిని కాదు కనుకా ఇక ముందు నా పేరుతో డూయి వాడకండి.

ఈ నైతిక మరణం పొంది ఇక సంవత్సరము గడిచాక అక్టోబర్ 1, 1905న అతడు పక్షవాతం బారిన పడ్డాడు. 19 డిసెంబర్ 1905న మరోసారి పక్షవాతం దాడి చేసింది. అతడు ఈ భయంకర వ్యాధి వలన నిస్సహాయుడై సైహూన్ నుండి ఒక ద్వీపము వైపు వెళ్ళిపోయాడు.

అతడు సైహూన్ నుండి బయటికి వెళ్ళిన మరుక్షణమే అతని అనుయాయులకు అతని గూర్చి భయంకర నిజాలు తెలిసినాయి. అతడు దుర్మార్గుడని, అతడు అనుయాయులకు మత్తు పానీయములు ఇచ్చేవాడని తెలిసింది. అతని ప్రత్యేక గది నుండి మధ్యము సీసాలు కూడ లభ్యమైనాయి. పెండ్లి కాని కొందరి అమ్మాయిలతో అతనికి అక్రమ సంబంధము లున్నాయని కూడ తెలిసింది. దాదాపు 85 లక్షలు దుర్వినియోగం జరిగినట్లుగా తెలిసింది. దాదాపు లక్ష రూపాయల వరకు సైహూన్ అందమైన స్త్రీలకు కానుకల రూపంలో ఖర్చు చేసినట్లు ఋజువైనది. ఈ ఆరోపణలన్నియు అబద్ధమని డూయి నిరూపించలేక పోయాడు. 1906వ సంవత్సరము డూయి కేబినెట్ ప్రతినిధుల బృందం తరుపున మేము నీకు బదులుగా వాల్వాను ప్రతినిధిగా ఎన్నుకుంటున్నామని మరియు నీ నీచమైన వ్యవహారాన్ని నీ దుర్మార్గపు కార్యాలను కఠినముగా ఖండిస్తున్నామని ఒక సందేశాన్ని పంపారు. ఈ సందేశములో ప్రత్యేకించి మేము క్రొత్తగా ఏర్పాటు చేసుకునే ఏర్పాట్లలో నీవు ఎలాంటి ఆటంకమును కల్గించుటకు ప్రయత్నించిన నీ నీచమైన కార్యాల రహస్యాలన్ని లోకానికి తెలియపరుస్తామని గట్టిగా హెచ్చరించారు.

కోర్టు సహాయముతో సైహూన్‌ను మరియు డబ్బును ఆధీనపర్చుకోవాలని డూయి ప్రయత్నించాడు. కాని ఫలితం దక్కలేదు. సైహూన్ పట్టణంలో డూయి సూచనలతో వేల మంది నడిచేవారు. అలాంటిది ఇప్పుడు ఒక్కరు కూడ అతని స్వాగతానికి రాలేదు. అతడు తన అనుయాయులను మళ్ళీ దగ్గరకు తీసుకోవాలని ప్రయత్నించాడు. కాని అతనికి నిరాశే ఎదురైనది. భౌతికముగా అతని శరీరము చాలా చెడిపోయింది. అతడు స్వయముగా ఒక అడుగు కూడ వేయలేని పరిస్థితిలో వున్నాడు. అతని సేవకుడు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశంనకు ఎత్తుకొన్ని తీసుకెళ్ళేవాడు.

ఈ స్థితిలోనే అతడు పిచ్చివాడై 9 మార్చి 1907న ఉదయం ఎంతో దు:ఖముతో నిరాశతో ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు. ఈ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణి చేసినట్లుగా నేను చూస్తుండగానే అతడు ఈ లోకాన్ని వదిలి వెళ్ళను పూర్తి అయినది.

డూయి మరణించగానే అమెరికా యూరప్ పత్రికలు విస్తృతముగా ఈ విషయాన్ని ప్రచురించాయి. ఈ విషయాన్ని సంపాదకీయముగా తీసుకొని వివరముగా వ్యాసాలు వ్రాసినారు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారి భవిష్యవాణి ప్రకారం డూయి మరణించాడని, అతని మరణంతో ముహమ్మదియ్య మసీహ్‌కు విజయం లభించిందని డూయి అపజయానికి గురైనాడని పత్రికల్లో ప్రచురించారు. కొందరైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఫోటోను ప్రచురించి డూయి మరణాన్ని ఇస్లాం గొప్ప విజయముగా నిర్ణయిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) వారిని గొప్పగా ప్రశంసించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన గ్రంథము " అంజామే ఆథమ్" ద్వారా ఇలాంటి నీచ, దుర్మార్గ స్వభావం కల్గిన పండితులందరిని పోటికి ఆహ్వానించారు. పోటి ( ముబాహిల) లో ఇలా దుఆ చేయాలి. ఓ దేవుడా! మాలో ఎవరైతే అసత్యవాదో అతడు ఒక సంవత్సరము లోపు ఏదేని భయంకర వ్యాధికి గురై లేదా పాము కాటు లేదా ఇతర మరేదైనా కష్టాన్ని ఎదుర్కొని ఆర్థిక ఇబ్బందులకు గురై మరణించుగాకా!.

ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా దుఆ కోరినారు. ఓ భూమ్యాకాశములు మీరే సాక్ష్యము!. ఈ పత్రికా చేరిన తరువాత చర్చలకు రాకుండా ధిక్కార చర్యలకు పాల్పడు, దూషించు వారిని అల్లాహ్ నాశనం చేయుగాకా!

(అంజామే ఆథమ్ పుట 66-67)

అల్లాహ్ తాలా తమరి దుఆలను స్వీకరించాడు. తమరి నోటి నుండి వచ్చిన ఒక్కొక్క మాట ప్రభావం చూపింది. విరోధులైన పండితులు ఎవరైతే తమ వ్యతిరేక స్వభావంను మార్చుకోలేదో అలాంటి వారికి వారి చర్యలకు ఫలితముగా ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన శిక్ష పడింది. మౌల్వీ రషీద్ అహ్మద్ గంగోహి చూపును కోల్పోయాడు. మరియు పాము కాటుకు గురై మరణించాడు. మౌల్వీ అబ్దుల్ అజీజ్ మరియు మౌల్వీ ముహమ్మద్ లాంటి మేధావులు కేవలం 13 రోజుల్లోపు ఒకరి తరువాత మరొకరు మరణించారు. వారి పూర్తి వంశము నాశనమైనది. నూతన ముస్లిం మౌల్వీ సాదుల్లాహ్ మరియు రసూల్ బాబా ప్లేగ్ వ్యాధి బారిన పడ్డారు. మౌల్వీ గులాం దస్తగీరు కుసూరి తన గ్రంథము ఫతేహ్ రహ్మాని పేజి నం॥ 26, 27 లో తమరి కి వ్యతిరేకముగా దుఆ చేసినాడు. ఆ గ్రంథము ప్రచురించకు ముందే అతడు మరణించాడు. వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనేవారు చాలా మంది వారి (అ) జీవితంలోనే నాశనమైనారు. 1906 వరకు చాలా మంది వ్యతిరేకులు మరణించారు. బ్రతికి ఉన్నవారు కూడ ఏదో ఒక ఆపదలో చిక్కుకొని ఉన్నారు. తమరి (అ) మరణం తరువాత మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, మౌల్వీ సనా ఉల్లాహ్ అమృతసరీ అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి చూచుటకు కొంత కాలం బ్రతికి ఉన్నారు. తుదకు వారు కూడ బాధలకు గురై పక్షవాతం వచ్చి మరణించారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 2, పుట 550-551)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తన ఉర్దూ కవిత్వంలో ఇలా తెల్పినారు.

శత్రువులందరిని నీవు గుంటలో దింపావు,<br>
మా కీర్తిని పెంపొందించినావు.<br>
వీరందరు నాతో ఓడిపోయారు,<br>
నీతోనే వీరందరు హతమార్చబడ్డారు.<br>
వారి దుర్మార్గపు చర్యలు వారినే చుట్టాయి<br>
మా పనులల్లో వారు ఆటంకములు కల్గించలేకపోయిరి.<br>
వారికి బాధ మాకు సంతోషము కలిగెను

నన్ను అవమానించదలచిన నా శత్రువులను పవిత్ర అల్లాహ్ అవమానించెను.

పాఠకుల కొరకు ఇక్కడ నేను ఇంకా కొందరు విరోధుల సంఘటనలను ప్రస్తావిస్తాను.

మౌల్వీ రసూల్ బాబా అమృతసరీ హుజూర్ (అ) కు వ్యతిరేకముగా నీచమైన గ్రంథాన్ని రచించాడు. అందులో హుజూర్ (అ)ను దూషించాడు. ఇతడు ప్లేగు వ్యాధి బారిన పడి మరణించాడు.

హఫీజాబాద్ మండలం, బట్టీ ఛట్టా నివాసి నూర్ అహ్మద్ ప్లేగ్ వ్యాధి నన్ను నాశనం చేయదని, అది మిర్జా సాహెబ్‌ను నాశనం చేయుటకు వచ్చిందని చాలా గర్వముగా మాట్లాడినాడు. ఆ తరువాత వారం గడువక ముందే అతడు మరణించాడు.

మౌల్వీ జైనులాబిదీన్ ఒక అహ్మదీతో పోటి పడ్డాడు. కొద్ది రోజుల తరువాత అతడు, అతని భార్య, అల్లుడు మొత్తం 70 మంది వరకు ప్లేగ్ వ్యాధి బారిన పడి మరణించారు.

హాఫిజ్ సుల్తాన్ సియాల్కోటి తన కుటుంబానికి చెందిన 9 నుండి 10 మందితో ప్లేగ్ వ్యాధి సోకి మరణించాడు.

హకీం ముహమ్మద్ షఫీ సియాల్కోటి అతని భార్య మరియు తల్లి, సోదరుడు అందరు ఒకరి తరువాత ఒకరు ప్లెగ్ వ్యాధివలన మరణించారు.


మిర్జా సర్దార్ బేగ్ సియల్కోటి తన దుర్భాషల మరియు గర్వం వలన ప్లెగు వ్యాధి బారిన పడ్డాడు.

చిరాఘ్‌దీన్ జమ్ము తన అహంకారముతో మరణించాడు.

మౌల్వీ ముహమ్మద్ అబుల్ హసన్ హుజూర్ (అ) వ్యతిరేకముగా ఒక పుస్తకాన్ని రచించాడు. ఇందులో అసత్యవాదికి వ్యతిరేకముగా దుఆ చేశాడు. చివరకు అతడు ప్లేగ్ వ్యాధి వలన మరణించాడు.

అబుల్ హసన్ అబ్దుల్ కరీం ఈ పుస్తకము రెండవ ఎడిషన్ ప్రచురించ దలచిన కారణముగా అతడు కూడ ప్లేగు వ్యాధి సోకి మరణించాడు.



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦੀਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 28 JAN 2021 Issue No. 04.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జర్మన్ పర్యటణలు: (మే, జూన్ 2015).

సంచిక 2 తరువాత: (జూన్ 8, 2015 సోమవారము )

మరల వారు ఇలా తెలిపారు: ఆర్థిక శాఖతో నేను ముడిపడి ఉన్నందున ప్రతి విషయాన్ని ఎంతో సూక్ష్మముగా చూస్తుంటాను. ఆపై లెక్కలు కట్టుటకు ప్రయత్నిస్తూ ఉంటాను. మీప్రేమాభిమానాలు, స్వచ్ఛత స్వాభిమానలు నాకు ప్రోత్సాహం లభించినది. కావున నేను ఒక విషయాన్ని తెలుపదలిచాను. జల్సా సమయంలో చాలా వరకు ఆహార పదార్థాలు వ్యర్థమవడం కనిపించాయి. నిర్వాహణ పరంగా ఇంత పటిష్టముగా వ్యవహరించినప్పుడు ఇలాంటి నష్టాలను కూడ మనం నివారించుకోవచ్చును.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెలిపారు: జల్సా నిర్వాహణ ఏర్పాట్లు చాలా విశృత స్థాయిలో ఉంటాయి. కావున ఇలాంటిచిన్న చిన్న లోపాలు సర్వ సాధారణముగా జరుగుతుంటాయి. ప్రజల అభిరుచులు, అలవాట్లు కూడ ఒకే విధముగా ఉండవు. కొందరు రొట్టెల అంచులను త్రుంచి పారేస్తారు, మరికొందరు సరిగా కాలని రొట్టె భాగంను త్రుంచి పారేస్తారు. మొత్తానికి ఆహారం వృధా కాకుండా ఉండడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటాము, మిగిలిన అహారాన్ని కూడ కాపాడడానికి ప్రయత్నిస్తుంటాము. ఆహారం వృధా కాకుండా చూసుకోవాలి. అహారమే లభించని పేదవారిని గూర్చి ఆలోచించాలి. హుజూర్ అన్వర్ ఆ అతిథురాలికి కృతజ్ఞతలు తెల్పుచూ మీరు మా లోపాలను చూపారు. ఈ విధముగానే సంస్కరించు కోవడం జరుగుతుంది. మరల ఇలా తెలిపారు. నేను ఎల్లప్పుడు జమాఅత్ సభ్యులకు బలహీనతలవైపు శ్రద్ధ చూపుతుంటాను. ఎందుకనగా పరస్పర సమాలోచనల వలనే లోపాలను దూరం చేసుకోవచ్చును.

అల్బానియా బృంద సభ్యుల భేటి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తో 8గంటల 45 నిమిషాలకు ముగిసింది. చివరిలో సభ్యులందరు ఒక్కొక్కరుగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాతో ఫోటో దిగారు.

తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రేమతో సభ్యులందరికి పెన్నులు, పిల్లలకు చాక్లెట్స్ ఇచ్చారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 9 గంటల 15 నిమిషాలకు మస్జిద్ ప్రాంగణంలోకి చేరుకున్నారు. అక్కడ నిర్ణయిత కార్యక్రమము ప్రకారం గౌ॥ హైదర్ అలీ జఫర్ ముబల్లిఘ్ జర్మనీ గారు 20 నిఖాల ప్రకటన చేశారు. ఆ సమయంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కూర్చొని ఉన్నారు. నిఖాల ప్రకటనల చివరిలో హుజూర్ అన్వర్ దుఆ చేయించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

జూన్ 9, 2015, మంగళవారము:

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం నాలుగు గంటల ముప్పై నిమిషాలకు మస్జిద్‌కు వచ్చేసి ఫజర్ నమాజ్‌ను చదువించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయ లేఖలను, నివేధికలను ఉత్తరములను పరిశీలించి అందుకు అనుగుణమైన సూచనలు సలహాలు ఇచ్చారు.

మస్జిద్ "బైతుస్సలామ్" శంఖు స్థాపన:

ఈ రోజు కార్యక్రమము మేరకు ఇసెర్‌లోహన్ నగరంలో మస్జిద్ బైతుస్సలాము కు శంఖుస్థాపన మరియు వెచిత నగరంలో మస్జిద్ బైతుల్ ఖాదిర్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉన్నాయి.

ఆ రెండు కార్యక్రమాల తరువాత హుజూర్ అన్వర్ రాత్రి వేళ ఉస్నాబ్రూక్ జమాఅత్‌లో బస చేసి, అక్కడి నుండి లండన్‌కు వెళ్ళే కార్యక్రమము ఉండెను.

కావున ఈ కార్యక్రమము మేరకు హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 10 గంటల 45 నిమిషాలకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. అప్పటి వరకు బైతుస్సుబూహ్ బయటి ప్రాంగణం జమాఅత్ సభ్యులు స్త్రీ పురుషులు, బాల బాలికలతో నిండి పోయినది. బాలబాలికలు అందరు బృందాలుగా ఏర్పడి వీడుకోలు పద్యాలు చదువి వినిపించారు.

జమాఅత్ సభ్యులు వరుస క్రమంలో చాలా దూరం వరకు నిలబడి యున్నారు. హుజూర్ అన్వర్ తమ శుభప్రదమైన చేతిని ఊపుతూ జమాఅత్ సభ్యుల వరస క్రమంలో నుండి ముందుకు వెళ్ళి సభ్యురాళ్ళ వరుస క్రమం వద్దకు వెళ్ళి అస్సలాము అలైకుం తెల్పి ఆ తరువాత దుఆ చేయించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ బృందం ప్రయాణం కొనసాగించినది. ఫ్రాంక్ ఫొట్ నుండి ఇస్రోలెహన్ మధ్య దూరం 203 కిలోమీటర్లు. ఒక గంట 55 నిమిషాల ప్రయాణం తరువాత 12 గంటల 40 నిమిషాలకు వేర్ జహోరీన్‌జైటెన్ హొటల్‌కు చేరుకున్నారు. ముందు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమము మేరకు అక్కడ శంఖు స్థాపన కార్యక్రమము కొరకు కొంత సమయం మేరకు బస చేశారు.

మరల ఒంటి గంట 05 నిమిషాలకు అక్కడి నుండి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుస్సలామ్ శంఖు స్థాపన కొరకు ప్రయాణమైనారు. ఆ భూ ప్రాంతం ఇస్రోలెహన్ నగరపు ఒక ముఖ్య భాగములో గలదు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ హొటల్ నుండి బయలు దేరగానే పోలీస్‌లు రెండు మోటర్ సైకిళ్లపై హుజూర్ బృందానికి రక్షణగా ముందుగా వెళ్ళుచూ దారిని అనుకూలముగా చేయసాగారు. 5 నిమిషాల వ్యవధిలోనే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వాహనం ఆ భూ ప్రాంతంకు చేరుకున్నది. అప్పటికే అక్కడ ఉన్నటు వంటి ప్రాంతీయ జమాఅత్ సభ్యులు, పిల్లలు, అందరు కలిసి ఎంతో ప్రేమాభిమానాలతో ప్రియమైన హుజూర్‌ను స్వాగతించారు. ప్రాంతీయ జమాఅత్ సభ్యులు ఈ రోజు ఉదయం నుండే తమ ప్రియతమ ఖలీఫా గారి రాక కోసం ఎదురు చూడసాగారు. ఈ రోజు వారందరికి ఆనందం మరియు సంతోషంతో నిండిన రోజు. వారి నగరంలో మొదటి సారి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన పాదములు అడుగులు మోపాయి. ప్రతి ఒక్కరు ఎంతో ఆనందించ సాగారు. జమాఅత్ సభ్యులు ఎంతో గొప్పగా ఎలుగెత్తుతూ నినాదాలు చేశారు. బాల బాలికలు బృందాలుగా ఏర్పడి స్వాగతపు పద్యాలు వినిపించసాగారు.

లోకల్ సదర్ జమాఅత్ గౌ॥రవూఫ్ అహ్మద్ గారు మరియు సఫీరుర్రహ్మాన్ నాసిర్ ముబల్లిఘ్ గారు హుజూర్ అన్వర్‌కు స్వాగతం పలికారు. ఆపై కరచాలనం చేయు భాగ్యంను పొందారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నిర్ధేశిత ప్రాంతానికి చేరుకొని అక్కడ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమము ఖుర్‌ఆన్ మజీద్ పఠనంతో ప్రారంభం కాగా, గౌ॥ సఫీరుర్రహ్మాన్ ముబల్లిఘ్ గారు ఖుర్‌ఆన్ పారాయణం చేయగా, అజీజం సఆదత్ అహ్మత్ గారు అనువాదంను చదువి వినిపించారు.

**(రాబోవు సంచికలో చదువుము).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz